4th ANNIVERSARY

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు



పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 06 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 05/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## అప్పుల్లో మునిగిన ఏపీకి..


# కేంద్రం..ఆక్సిజన్..!!

రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీలో లోకేశ్


### రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించిన లోకేశ్

- ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి లోకేశ్
- రక్షణ రంగ పరికరాల యూనిట్లు రాష్ట్రానికి వచ్చేలా చూడాలి
- ఏపీని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నట్లు వివరించారు
- అమరావతి, పోలవరం పనులు సాగుతున్న తీరును వివరించిన లోకేశ్
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు
- మరోవైపు ఏపీ అభివృద్ధికి మా సహకారాలు అందిస్తాం : రాజ్‌నాథ్ సింగ్

..2వ పేజీలో



**ఢిల్లీ:** ఏపీ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు ఢిల్లీ పర్యటన కొనసాగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. లోకేశ్‌తో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను రాజ్‌నాథ్ సింగ్‌కు లోకేశ్ వివరించారు. ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. రక్షణ రంగ పరికరాల యూనిట్లు రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఏపీని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నట్లు వివరించారు. అమరావతి, పోలవరం పనులు సాగుతున్న తీరును లోకేశ్ వివరించారు. అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం ఆక్సిజన్



## క్రికెటర్ గొంగడి త్రిషకు

# రూ.కోటి నజరానా..

ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి

- భవిష్యత్‌లో దేశం తరపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు
- టీ20 వరల్డ్‌కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్‌రౌండ్ ప్రదర్శన
- టీమ్‌ఇండియా కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది

**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాదపూర్వకంగా కలిశారు. ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిషను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. అండర్ 19 ప్రపంచ కప్ టీమ్‌లో మరో సభ్యురాలు ధ్రుతి కేసరి, టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10 లక్షల చొప్పున ప్రకటించారు. త్రిషను సత్కరించిన సీఎం.. భవిష్యత్‌లో దేశం తరపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. టీ20 వరల్డ్‌కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష అదరగొట్టింది. టీమ్‌ఇండియా కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.

**అండర్-19 మహిళా క్రికెటర్ గొంగడి త్రిషకు రూ కోటి నజరానా..** ..2వ పేజీలో



## ఈ ఏడాదీ

# మంటలే..!

- ఫిబ్రవరిలోనే అసాధారణ వేడి, ఉక్కపోత
- రాష్ట్రంలో పెరుగుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- నందిగామలో 38.4 డిగ్రీల నమోదు

రాష్ట్రంలో కొద్దిరోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఫిబ్రవరిలోనే ఈ పరిస్థితేంటని హడలిపోతున్నారు.

**విశాఖపట్నం:** రాష్ట్రంలో కొద్దిరోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఫిబ్రవరిలోనే ఈ పరిస్థితేంటని హడలిపోతున్నారు. భూతాపం కారణంగా 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ సంస్థ అంచనా వేస్తోంది. ఈసారి శీతాకాలంలో చలి తీవ్రత తగ్గిపోయింది. ఫిబ్రవరిలో అసాధారణ వేడి వాతావరణం నెలకొంటుందని ఐఎండీ ఇప్పటికే అంచనా వేసింది. ఈనెల రెండో వారం నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయని భావిస్తోంది. మంగళవారం తుని, నరసాపురం, కాకినాడ, మచిలీపట్నం, నందిగామ, బాపట్ల, కావలి, కర్నూలు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3 నుంచి 6 డిగ్రీలు పెరిగాయి. ఫలితంగా ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాబోయే రెండు రోజుల్లో కోస్తా జిల్లాల్లో 2 నుంచి 4 డిగ్రీలు, రాయలసీమలో 2 నుంచి 3 డిగ్రీలు పెరగొచ్చని ఐఎండీ ప్రకటించింది. 2010-2024 మధ్యకాలంలో పదేళ్లు వేడి సంవత్సరాలుగా రికార్డు సృష్టించాయి. 2015-2024 అత్యంత వేడి దశాబ్దంగా నిలిచింది. సగటున 0.31 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. సగటున ఒక డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగితే మరణాల శాతం 0.2 శాతం నుంచి 5.5 శాతం పెరిగే ప్రమాదముందని పరిశోధనలు చెబుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

**సముద్రాలు కలుషితమై...** గ్రీన్ హౌస్ వాయువుల (కార్బన్ డయాక్సైడ్, మీథేన్ తదితరాలు) ప్రభావంతో ఏటికేడు రికార్డు స్థాయిలో వేడి ..2వ పేజీలో

## కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన..



# చంద్రబాబు సర్కార్..!!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది

ఇక యాక్షన్ షురూ..!


### అమ్మభాషకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

- ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయం
- సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది
- ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలి
- అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలి
- తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది
- తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ
- అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుంది


అమ్మభాషకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇకపై ఏపీలో ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో వెలువడనున్నాయి. తెలుగుభాష పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ.

..2వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను




తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది.




## రథసప్తమి.. సూర్యప్రభ వాహనంపై

# దేవదేవుని కటాక్షం..!

పరవశించిపోయిన భక్తజనం..

తిరుమల క్షేత్రంలో సూర్య జయంతి వేడుక ముగిసింది. రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వస్తున్న టిటిడి ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేడుక జరిపింది.

2



**తితిదే కీలక నిర్ణయం..**

హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు

# క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా..

**(మొదటిపేజి తరువాయి)** తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన యువ క్రికెటర్ గొంగడి త్రిష ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అండర్–19 మహిళల వరల్డ్‌కప్‌లో తన అద్భుత ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేసిన త్రిషను సీఎం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

**కోటి రూపాయల ప్రోత్సాహకం..** జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి త్రిష ప్రతిభను కొనియాడుతూ కోటి రూపాయల నజరానా ప్రకటించారు. "నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది. భవిష్యత్తులో భారత జట్టును మరింతగా గెలిపించాలి" అంటూ ఆమెకు ప్రోత్సాహం అందించారు. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెటర్లు ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.



**ధృతి కేసరికి రూ. 10 లక్షల నజరానా...** అండర్–19 మహిళల వరల్డ్ కప్ టీమ్‌లో సభ్యురాలిగా నిలిచిన మరో తెలంగాణ క్రీడాకారిణి ధృతి కేసరి ను కూడా సీఎం అభినందించారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 10 లక్షల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

**కోచ్, ట్రైనర్లకు కూడా ప్రోత్సాహం...** కేవలం క్రీడాకారులకే కాకుండా,వారిని తీర్చిదిద్దిన కోచ్‌లు,ట్రైనర్లకు కూడా గుర్తింపు ఇవ్వడం ప్రభుత్వం యొక్క లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అండర్–19 మహిళల టీమ్ హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినిలకు చెరో 10 లక్షల నగదు ప్రోత్సాహ కం ప్రకటించారు. మహిళా క్రీడాకారుల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. "మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది" అని తెలిపారు.

## కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు సర్కార్..!!

**(మొదటిపేజి తరువాయి)** తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హెూం శాఖ. ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హెూం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా,భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రం ఆక్సిజన్..!!



**(మొదటిపేజి తరువాయి)** అందిస్తోందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఏపీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు.

## ఈ ఏడాదీ మంటలే..!

**(మొదటిపేజి తరువాయి)** పెరుగుతోంది. ఈ కారణంగా భూతాపం పెరుగుతోంది. బొగ్గు ఆధారిత విద్యుత్తు వినియోగం పెరగడం కూడా ఒక కారణం. సాధారణంగా సముద్రాలు 30 శాతం కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహిస్తాయి. సముద్రాలు కూడా కలుషితం కావడంతో ఆ ప్రక్రియ సరిగా జరగట్లేదు. ఈసారి మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ తొలి వారం నుంచే వడగాలులు వీచే అవకాశముంది.

## తితిదే కీలక నిర్ణయం..

**హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు**



**తిరుమల :** హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అసలు మనిషివేనరా.. జాబ్‌లో నుంచి తీసేశారని..
## పిల్లల వార్డు ఆక్సిజన్ వైర్లు కట్ చేశాడు..

**వీడు అసలు మనిషేనా?.. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమా?.. ఉద్యోగంలోంచి తీసేసారనే కోపంతో పిల్లల వార్డులోని ఆక్సిజన్ సరఫరా ఆపేశాడో నీచుడు.. సిబ్బంది కానీ అప్రమత్తం కాకుంటే ఏకంగా 150 మంది పసిపిల్లల ప్రాణాలు పోయేవి.. ఆస్పత్రి వర్గాలకు బ్యాడ్ నేమ్ తేవాలనే అతను ఇలా చేశాడని పోలీసులు చెబుతున్నారు.**



విశాఖ KGHలో జరిగిన ఈ ఘటనతో నగరమంతా ఉలిక్కి పడింది. NICUకు వెళ్లే ఆక్సిజన్ సరఫరా నిలిపిసి పసిపిల్లల ప్రాణాలతో రౌడీషీటర్లు చెలగాట మాడారు. ఏకంగా ఆక్సిజన్ పైపులు కట్ చేసేందుకు యత్నించారు. తనను ఉద్యోగంలో తీసేసారనే కోపంతో ఈ నిర్వాకానికి పాల్పడ్డాడు. ఐతే సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. సెక్యూరిటీ అతన్ని అడ్డుకోగా.. కత్తితో బెదిరించి దాడికి కూడా యత్నించారు. ఈ ఘటనపై సీపీకి ఫిర్యాదు చేశారు ఆస్పత్రి సూపరింటెండెంట్. రౌడీషీటర్ రేపుల రాజు సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఆ NICU వార్డులో మొత్తం 150 మంది పసిపిల్లలు ఉన్నట్లు చెప్పారు ఆస్పత్రి సూపరింటెండెంట్ శివానంద్. సిబ్బంది అప్రమత్తతోనే పెను ప్రమాదం తప్పిందన్నారు. గతంలోనూ రేపుల రాజు ఇలాగే చేయగా.. పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.. అయితే పోలీస్ కౌన్సిలింగ్ తర్వాత కూడా అతడిలో మార్పు రాలేదంటున్నారు.. రేపుల రాజుపై రౌడీషీట్ కూడా ఉందంటున్నారు సీఐ జీడీ.బాబు. గంజాయి మత్తుకు బానిస కావడంతో ఆసుపత్రి నుంచి రాజును సస్పెండ్ చేశారు. దీంతో వారిపై కక్ష పెంచుకున్న రాజు ఈ విధంగా చేశాడని చెబుతున్నారు. ఈ ఘటనలో రాజు సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..

**ప్రీ-ఫైనల్ పరీక్షా సమయాల్లో కీలక మార్పు!**

**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి ప్రీ–ఫైనల్ పరీక్షలు రేపట్నుంచి (ఫిబ్రవరి 6) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యాశాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ప్రీ ఫైనల్ పరీక్షల సమయాల్లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. రంజాన్ పండగ సందర్భంగా ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ పరీక్ష సమయాల్లో కీలక మార్పులు చేసింది..**




**హైదరాబాద్, ఫిబ్రవరి 5:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదోతరగతి ప్రీ–ఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే రంజాన్ పండగ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ పరీక్ష సమయాల్లో కీలక మార్పులు చేసింది. సాధారణంగా పరీక్షలను మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు నిర్వహిస్తారు. అయితే రంజాన్ కారణంగా పరీక్ష సమయాన్ని గంట ముందుకు జరిపారు. దీంతో పదో తరగతి ప్రీ–ఫైనల్ పరీక్షలు మధ్యాహ్నం 12.15 గంటల నుంచి మధ్యాహ్నం 3.15 గంటల వరకు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం పరీక్షలను గంటన్నర వ్యవధిలోనే నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రారంభమై 1.45 గంటలకే ముగుస్తాయన్నమాట. పరీక్ష సమయాల్లో మార్పు కారణంగా మధ్యాహ్నం 12.15 గంటలలోపే పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తారు. కాగా పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. పదో తరగతి ప్రీ–ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్ ప్రకారం మార్చి 6వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 7 తేదీన సెకండ్ లాంగ్వేజ్, మార్చి 10 తేదీన ఇంగ్లీష్, మార్చి 11 తేదీన గణితం, మార్చి 12 తేదీన భౌతిక శాస్త్రం, మార్చి 13 తేదీన జీవ శాస్త్రం, మార్చి 15 తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు ఇప్పటికే ప్రీ–ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌ను కూడా విద్యాశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక ఈ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. అంటే మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి.

# టెట్ అభ్యర్థులకు రైల్వేలో ఉద్యోగాలు..

**దరఖాస్తు గడువు పొడిగిస్తూ ప్రకటన జారీ**


**టెట్ అర్హత కలిగిన నిరుద్యోగ అభ్యర్థులకు రైల్వే శాఖ తీపి కబురు చెప్పింది. దేశంలోని వివిధ రీజియన్లలో గ్రాడ్యుయేట్ టీచర్లు, సైంటిఫిక్ సూపర్‌వైజర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, చీఫ్ లా అసిస్టెంట్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, లైబ్రేరియన్, ప్రైమరీ రైల్వే టీచర్, అసిస్టెంట్ టీచర్ తదితర పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది..**

రైల్వే శాఖలోని ఆర్ఆర్‌బీ మినిస్టీరియల్, ఐసోలేటెడ్ కేటగిరీ పోస్టులకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 6, 2025వ తేదీతో ముగుస్తుందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (%==దీ%) దరఖాస్తు గడువు పెంపొందిస్తూ కీలక ప్రకటన జారీ చేసింది. తాజా ప్రకటన మేరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 16, 2025వ తేదీ వరకు పొడిగించింది. దీంతో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం దొరికినట్లైంది. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఆర్‌బీ అభ్యర్థులకు సూచించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు, సైంటిఫిక్ సూపర్‌వైజర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, చీఫ్ లా అసిస్టెంట్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, లైబ్రేరియన్, ప్రైమరీ రైల్వే టీచర్, అసిస్టెంట్ టీచర్ తదితర పోస్టులు మొత్తం 1036 వరకు భర్తీ చేయనున్నారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి.

**పోస్టుల వివరాలు ఇవే..**

- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల సంఖ్య : 187
- సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టుల సంఖ్య: 03
- ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ల పోస్టుల సంఖ్య: 338
- చీఫ్ లా అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 54
- పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల సంఖ్య: 20
- ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల సంఖ్య: 18
- సైంటిఫిక్ అసిస్టెంట్/ ట్రైనింగ్ పోస్టుల సంఖ్య: 02
- జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టుల సంఖ్య: 130
- సీనియర్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 03
- స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 59
- మ్యూజిక్ టీచర్ పోస్టుల సంఖ్య: 10
- ప్రైమరీ రైల్వే టీచర్ పోస్టుల సంఖ్య: 03
- లైబ్రేరియన్ పోస్టుల సంఖ్య: 188
- అసిస్టెంట్ టీచర్ పోస్టుల సంఖ్య: 02
- ల్యాబొరేటరీ అసిస్టెంట్/ స్కూల్ పోస్టుల సంఖ్య: 07
- ల్యాబ్ అసిస్టెంట్ గ్రేడ్–3 పోస్టుల సంఖ్య: 12

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టును అనుసరించి





సంబంధిత విభాగాల్లో డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, ఎంబీఏతో పాటు టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జనవరి 01, 2025 నాటికి 18 ఏళ్లు నిండి ఉండాలి. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థు లు రూ.500, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఎక్స్ సర్వీస్‌మెన్, ఈబీసీ, మైనారిటీ అభ్యర్థులు రూ.250 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఫిబ్రవరి 17 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఫిబ్రవరి 19 నుంచి 28 వరకు దరఖాస్తుల సవరనకు అనుమతిస్తారు. ఆన్‌లైన్ రాత పరీక్ష, టీచింగ్ స్కిల్ టెస్ట్, ట్రాన్స్‌లేషన్ టెస్ట్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

## రథసప్తమి.. సూర్యప్రభ వాహనంపై
# దేవదేవుని కటాక్షం..!

**పరవశించిపోయిన భక్తజనం..**

తిరుమల క్షేత్రంలో సూర్య జయంతి వేడుక ముగిసింది. రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వస్తున్న టిటిడి ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేడుక జరిపింది. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామి 7 వాహన సేవలను అందుకున్నారు. తిరుమల క్షేత్రంలో 1564 నుండి రథసప్తమి జరుగుతోంది.



రథసప్తమి పర్వదినాన్ని శాసనాధారాలు ఉండగా సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేసి రథసప్తమి ని వేడుకగా నిర్వహిస్తున్నారు. తిరుమల క్షేత్రంలో 1564 నుండి రథసప్తమి జరుగుతోంది. రథసప్తమి పర్వదినాన్ని శాసనాధారాలు ఉండగా సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేసి రథసప్తమి ని వేడుకగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 4 రథ సప్తమి సందర్భంగా తిరుమల స్వామివారికి ఉదయం తోమాల, కొలువు, సహస్రనామార్చన నిర్వహించారు. ఆ తర్వాత సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఊరేగి అనుగ్రహించారు. అర్ధ బ్రహ్మోత్సవంగా మినీ బ్రహ్మోత్సవంగా పరిగణించే ఒక రోజు బ్రహ్మోత్సవం విజయవంతంగా టీటీడీ నిర్వహించింది. గత 460 ఏళ్లుగా తిరుమలలో రథసప్తమి నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 4 రథ సప్తమి సందర్భంగా తిరుమల స్వామివారికి ఉదయం తోమాల, కొలువు, సహస్రనామార్చన నిర్వహించారు. ఆ తర్వాత సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఊరేగి అనుగ్రహించారు. అర్ధ బ్రహ్మోత్సవంగా మినీ బ్రహ్మోత్సవం గా పరిగణించే ఒక రోజు బ్రహ్మోత్సవం విజయవంతంగా టీటీడీ నిర్వహించింది. గత 460 ఏళ్లుగా తిరుమలలో రథసప్తమి నిర్వహిస్తున్నారు. సూర్యప్రభ వాహనంతోనే రథసప్తమి ప్రారంభం కాగా ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు వైభవంగా జరిగింది. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఎంతో ఆసక్తితో నిరీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామి వారి వాహనసేవ వైభవంగా జరిగింది. సూర్యప్రభ వాహనంతోనే రథసప్తమి ప్రారంభం కాగా ఉదయం 5.30 నుండి 8 గంటల వరకు వైభవంగా జరిగింది. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యాన్ని తిలకించేందుకు ఎంతో ఆసక్తితో నిరీక్షించిన భక్తులు భక్తిపారవశ్యంతో పులకించారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామి వారి వాహనసేవ వైభవంగా జరిగింది. సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాతగా మొక్కులు చెల్లించారు. ఇక ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడనిఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభగా భావించే భక్తులు సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడేనని నమ్మకం. సూర్యుడు సకల రోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాతగా మొక్కులు చెల్లించారు. ఇక ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడనిఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభగా భావించే భక్తులు సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడేనని నమ్మకం. సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్య నారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకంకాగా సూర్యప్రభ వాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం ఇచ్చారు. సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్య నారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకంకాగా సూర్యప్రభ వాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం ఇచ్చారు. రథసప్తమిలో మూడో వాహనమైన గరుడ వాహనసేవ వేడుకగా జరిగింది. సర్వపాప ప్రాయశ్చిత్తం గా గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తగా ఉదయం 11 నుండి 12 గంటల వరకు సాగింది. గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న వాహన సేవగా భావించే భక్తులు గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారుజ్ఞానవైరాగ్య ప్రాప్తి కోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయన్నది భక్త కోటి నమ్మకం. రథసప్తమిలో మూడో వాహనమైన గరుడ వాహనసేవ వేడుకగా జరిగింది. సర్వపాప ప్రాయశ్చిత్తం గా గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తగా ఉదయం 11 నుండి 12 గంటల వరకు సాగింది. గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న వాహన సేవగా భావించే భక్తులు గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారుజ్ఞానవైరాగ్య ప్రాప్తి కోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయన్నది భక్త కోటి నమ్మకం. రథసప్తమిలో నాలుగో వాహనమైన హనుమంత వాహనసేవ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు వాహనంపై భక్తులకు ఉభయ దీవేరులతో శ్రీవారు దర్శనం ఇచ్చారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు గా విశ్వసించే భక్తులు మొక్కులు చెల్లించారు. రథసప్తమిలో నాలుగో వాహనమైన హనుమంత వాహనసేవ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు వాహనంపై భక్తులకు ఉభయ దీవేరులతో శ్రీవారు దర్శనం ఇచ్చారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు గా విశ్వసించే భక్తులు మొక్కులు చెల్లించారు. టీటీడీ శ్రీ వేంకటేశ్వర బాలమందిరం లో చదువు కుంటున్న విద్యార్థులు ఆలపించిన ఆదిత్య హృదయం సూర్యాష్టకం, సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తర మాడ వీధిలోకి సూర్యప్రభ వాహనం రాగా విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. కొన్నేళ్లుగా బాలమందిరం విద్యార్థులు శ్లోకాలు ఆలపిస్తున్నారు. సూర్యప్రభ వాహనసేవలో వివిధ కళా బృందాల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. సూర్యదేవుని వేశష ధారణలు, దశావతారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టీటీడీ శ్రీ వేంకటేశ్వర బాలమందిరం లో చదువు కుంటున్న విద్యార్థులు ఆలపించిన ఆదిత్య హృదయం సూర్యాష్టకం, సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తర మాడ వీధిలోకి సూర్యప్రభ వాహనం రాగా విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. కొన్నేళ్లుగా బాలమందిరం విద్యార్థులు శ్లోకాలు ఆలపిస్తున్నారు. సూర్యప్రభ వాహనసేవలో వివిధ కళా బృందాల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. సూర్యదేవుని వేశష ధారణలు, దశావతారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కల్పవృక్ష వాహనంలో పాల్గొన్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులు, టిటిడి అధికారుల ముందు టీటీడీ చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు నుంచి సంతృప్తి వ్యక్తం అయింది. నాలుగు మాడ వీధుల్లో భక్తులు సౌకర్యార్థం టిటిడి అధికారులు, సిబ్బంది, పోలీసులు, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారనీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు హర్షం వ్యక్త చేశారు. గ్యాలరీలలోకి అన్న ప్రసాదాలు , తాగునీరు, పాలు, మజ్జిగ, బాదం పాలు, శెనగలు క్రమం తప్పకుండా అందించారన్న ఫీడ్ బ్యాక్ భక్తుల నుంచి అందింది. కల్పవృక్ష వాహనంలో పాల్గొన్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులు, టిటిడి అధికారుల ముందు టీటీడీ చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు నుంచి సంతృప్తి వ్యక్తం అయింది. నాలుగు మాడ వీధుల్లో భక్తులు సౌకర్యార్థం టిటిడి అధికారులు, సిబ్బంది, పోలీసులు, జిల్లా యంత్రాంగం, శ్రీవారి సేవకులు విశేష సేవలు అందించారనీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు హర్షం వ్యక్త చేశారు. గ్యాలరీలలోకి అన్న ప్రసాదాలు , తాగునీరు, పాలు, మజ్జిగ, బాదం పాలు, శెనగలు క్రమం తప్పకుండా అందించారన్న ఫీడ్ బ్యాక్ భక్తుల నుంచి అందింది. లక్షలాది మంది భక్తుల మధ్య జరిగిన రథసప్తమి కన్నుల పండుగగా ముగిసింది. సూర్య జయంతి ని పురస్కరించుకొని తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహా లో తిరుమల క్షేత్రం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ప్రతి ఏటా మాఘశుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ జరుగుతోంది లక్షలాది మంది భక్తుల మధ్య జరిగిన రథసప్తమి కన్నుల పండుగగా ముగిసింది. సూర్య జయంతి ని పురస్కరించుకొని తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహా లో తిరుమల క్షేత్రం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ప్రతి ఏటా మాఘశుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ జరుగుతోంది పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి న సిబ్బంది ప్రశంసలు అందుకుంది. శ్రీవారి సేవకులు అవిశ్రాంతంగా సేవలు అందించారన్న అభిప్రాయాన్ని టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ముందు భక్తులు వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి న సిబ్బంది ప్రశంసలు అందుకుంది. శ్రీవారి సేవకులు అవిశ్రాంతంగా సేవలు అందించారన్న అభిప్రాయాన్ని టిటిడి ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో ముందు భక్తులు వ్యక్తం చేశారు.

# ఏకాగ్రతే విజయానికి సోపానం

**సమయ సద్వినియోగంతో మంచి ఫలితాలు**

**మహానంది మండలంలో డిఈవో ఆకస్మిక తనిఖీలు**

**ఎస్.ఎస్.సి విద్యార్థులకు దిశా నిర్దేశం: ఎం .రామసుబ్బయ్య**

**మహానంది ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని నంద్యాల జిల్లా



విద్యాధికారి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం మహానంది మం డలం గాజులపల్లె, గోప వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈవో సందర్శించారు. గాజులపల్లె లో ఉద యం ఎస్ .ఎస్. సి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు.ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ ఉపాధ్యాయులు రమేష్ ,వెంకటేశ్వర్లుతో పదవ తరగతి విద్యార్థుల విజయానికి ఉపకరించే 100 రోజుల ప్రణాళిక అమలు గురించి మాట్లాడారు.అనంతరం ఆయన గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రార్ధనా సమయానికి చేరుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సమయపాలన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తో పదవ తరగతి విద్యార్థుల ప్రగతిపై మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. పుస్తక పఠనానికి ప్రాధాన్యమిచ్చి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. డి ఈ ఓ ఎం.రామసుబ్బయ్య సందర్శించిన రెండు పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు మహానంది మండల విద్యాధికారి తెలిపారు.

## రోజురోజుకు మితిమీరి పోతున్న
# ప్రైవేట్ విద్యాసంస్థల అరాచకాలు

**శ్రీచైతన్య పాఠశాలలో దారుణం**

**ఏలూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** జిల్లా లోని ముసునూరు మండలం పరిధిలోగల చక్కపల్లి గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలో మంగళవారం నాడు దారుణం చోటుచే



సుకుంది. డోల వైష్ణవి (4) పాప LKG చదువుతున్న పాపపై చేతివాటం చూపించిన సిబ్బంది. ఆవేదన వ్యక్తం చేసిన బాధిత తల్లిదండ్రులు. అసికందుపై ఇంతటి దారుణానికి వడికెట్టిన విద్యాసంస్థ యాజమాన్యంపై, ఉపాధ్యాయుడిపై, చర్యలు తీసు కోవాలని విద్యార్థిని కుటుంబ సభ్యులు డిమాండ్. తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను వీడి కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్పించి ఉన్నత ఉద్యోగాలను కల్పించాలనే ఆత్రుతతో ఆయా పాఠశాలలో చేర్పిస్తే పసిగందులను ఇంతటి తీవ్రంగా హింసిస్తూ వారి రాక్షసత్వాన్ని నిరూపించుకుంటున్నారని చిన్నారి బంధువులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై ధ్వజమెత్తారు. ఇంతటి దారుణానికి కారణమైన విద్యా సంస్థను, ఉపాధ్యాయుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ప్రసన్న గురించి మాట్లాడుకోవడమే వేస్ట్

**ప్రసన్నకు తెలిసిందల్లా దోచుకోవడం దాచుకోవడమే**

**స్వంత పార్టీ నాయకులను అదుపులో పెట్టుకోలేక మా పై నిరాధార ఆరోపణలా**

**మాజీ మంత్రినని చెప్పుకునే ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరి ప్రభుత్వంలో మంత్రి అయ్యారు**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కోవూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** అస్థిత్వం చాటుకోవడానికే మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ప్రెస్ మీట్లు పెట్టి మీడియా ముందు కపట నాటకాలాడుతున్నాడని ఎమ్మెల్యే వేమిరెడ్డి




ప్రశాంతి రెడ్డి ఫైర్ అయ్యారు. కోవూరులో పాత్రికేయులు అడిగిన ఒక ప్రసన్నకు ఆమె సమాధానం చెబుతూ స్వంత పార్టీ నాయకులను నియంత్రించుకోలేక టిడిపి నేతలను ఆడిపోసుకుంటున్న ప్రసన్న తీరు అతని అసమర్ధతకు అద్దం పడుతుందన్నారు. పనీ పాట లేని మాజీలు పబ్లిసిటీ కోసం ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మాజీ మంత్రినని చెప్పుకునే ప్రసన్న వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారా.. టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకోవడం దాచోవడమే టార్గెట్ గా పెట్టుకొని స్వలాభం తప్ప సామాన్యుల కోసం పని చేసిన చరిత్ర లేని మాజీల మాటలను మీడియా కూడా లైట్ తీసుకోవాలన్నారు.

## పొలం సాగుకు వెళితే తుపాకీతో
# బెదిరించారు..!

**కులం పేరుతో దూషణలు ..!...పోరాటాలు చేస్తే రేప్ కేసులు..!**

**మాకు మద్దతుగా నిలుస్తున్న ఎమ్మెల్యే పై అపనిందలు**

**చుక్క శ్రీదేవిపై చర్యలు తీసుకోవాలి...కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన బాధితులు**

**పార్వతీపురం ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్:** పార్వతీపురం మండలం ఎం ఆర్. నగర్ మరియు పెద్ద బొండపల్లి గ్రామంలో దళితులు సాగు చేస్తున్న భూములు ఆక్రమించిన







మహిళపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ వద్ద బాధితులు నిరసన తెలిపారు. అనంతరం బాధితులు మీడియా ముఖంగా మాట్లాడుతూ..పార్వతీపురం మండలం పెదబొండపల్లి మరియు ఎం ఆర్ నగర్ పాంత్రంలో దళితులు సాగు చేస్తున్న భూములు చుక్క శ్రీదేవి కబ్జా చేసిందని రెండు గ్రామాల దళితులు,రజికలు దేశబత్తుల శ్రావణి, మహేష్ లు ఆరోపించారు.గత ప్రభుత్వం లో శ్రీదేవి ఆధీనంలో ఉన్న భూములు దళితులకు చెందినవే అని చెప్పిన అధికారులు పట్టించుకోలేదన్నారు. పొలం సాగుకు వెళితే శ్రీదేవి తుపాకీ తో బెదిరించిందని వెల్లడించారు. దళితులను కించపరిచేలా దూషిస్తూ రేప్ కేసు లు పెట్టిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర వద్దకు వెళ్ళి మా గోడును వినిపించమన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే అండగా ఉన్నారని తెలిసి ఆయన పై తప్పుడు ప్రచారం చేసేలా ఒక పత్రిక తో శ్రీదేవి మాట్లాడిందని వివరించారు. తప్పుడు ప్రచారం మానుకోకపోతే పోరాటం ఉధృతం చేస్తామని బాధితులు హెచ్చరించారు.

## ధర్మవరం పట్టణంలో బజాజ్, శ్రీరామ్, TVS
# ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలి

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** పట్టణంలో పలు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల ఏజెంట్లు కస్టమర్లతో ఇష్టాను సారంగా అవలంబిస్తున్నారు. ఒక కంతు పెండింగ్ ఉన్న దాడులు చేయడం, దుర్భాషలాడడం ఇంటి దగ్గరికి వెళ్లి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతున్నది. వారి ఏజెంట్లు ఓ గ్రూప్ ముఠాగా తయారై అమాయకమైన ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి వారి ఆర్థిక ఇబ్బందులు ఆసరాగా చేసుకుని వారే లోన్ కల్పించి వడ్డీ మీద వడ్డీ వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒకటి రెండు కంతులు పెండింగ్ ఉండడంతో ఈ ముఠా సభ్యులంతా కలిసి వారిపై దాడి చేయడం వారి ఇంట్లో వస్తువులను తీసుకురావడం, ఆడవారిని అసభ్యంగా ప్రవర్తించడం పట్టణంలో చాలా జరుగుతున్నాయి. ఇప్పటికే చేనేత పరిశ్రమ పరిస్థితి తీవ్ర సంక్షేమంలో కూరుకుపోవడంతో చేనేత కార్మికులునే టార్గెట్




చేసుకొని ప్రైవేట్ ఫైనాన్స్ వారు ఇష్టానుసారంగా అవలంబిస్తున్నారు. వీరు చేస్తున్న దోపిడీకి చాలామంది ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి చూస్తున్నాం.చాలా మంది ఏజెంట్లు వారి కస్టమర్ తో కంతు అమౌంట్ కట్టించుకొని ఫైనాన్స్ కంపెనీకి కట్టకుండా, కట్టినట్టుగా వారి కస్టమర్ కి కట్టాము అని రసీదు కూడా ఇవ్వకుండా మభ్యపెట్టి, కంపెనీ నుండి కాల్స్ రాకుండా చేసి కస్టమర్స్ ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇన్ని జరుగుతున్న కూడా ఏజెంట్స్ మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా సరే వారు ఉన్నటువంటి నామ్స్ ను లీగల్ ద్వారా పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము.

## గుండె సంబంధిత వ్యాధులతో
# అపోహాలు వద్దు

**పామిడి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** ఈ మధ్యకాలంలో చాలామందికి చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని గుండె సంబంధిత వ్యాధులు ఆందోళనకు గురిచేస్తున్నాయి



మారిన జీవనశైలి ,ఆహారపు అలవాట్ల కారణంగా వయసుతో సంబంధం లేకుండా హార్టటాక్ సంభవిస్తుంది. గుండె జబ్బుల మరణాలను నివారించేందుకు స్టేమి చికిత్స భరోసా కలిగిస్తుందని పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి dr. శివ కార్తీక్ రెడ్డి అన్నారు. గుండె జబ్బులకు సంభవించిన స్టేమి గుండెకు భరోసా అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గుండె జబ్బు వస్తే ముందు జాగ్రత్తలు ఛాతీలో నొప్పి,ఎడమ భుజం లాగడం,ఆయాసంగా ఉండడం,గుండెదడ,స్పృహకోల్పోవడం తదిత లక్షణాలు ఉంటే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. అవి ప్రారంభమైన మొదటి గంటలోపు ఆసుపత్రికి వస్తే వారికి పరీక్షలు నిర్వహించి 45,000 వేల రూపాయల విలువ చేసే ఇంజెక్షన్ ఉచితంగా అందిస్తున్నారు. ప్రజలంతా ఇలాంటి స్టేమి చికిత్స పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శివకుమారి, ఎదులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏ ఎన్ ఎమ్, ఆశా వర్కర్లు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి తాసిల్దార్ నిజాముద్దీన్ ను కలిసిన
# బిజెపి నాయకులు

**హొళగుంద ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్:** మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇన్చార్జి తాసిల్దార్ నిజాముద్దీన్ ను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా స్థానిక ఇంచార్జి తహసిల్దారు నిజాముద్దీన్ ను కలిసి ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో పలువురు రైతులు ఎన్నో రెవెన్యూ సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలను పరిష్కారించి వారికి తగు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని అలాగే, రెవిన్యూ లో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను సైతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబరు చిదానంద, మాజీ మండల అధ్యక్షులు ఏ ఈ ఎన్ ప్రసాద్, మండల జనరల్ సెక్రటరీ మహేష్, ఉలిగన్న, మండల వైస్ ప్రెసిడెంట్ బెణకప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను
# రద్దు చేయరాదు

**: కే పి నారాయణ స్వామి**

**ఆలూరు ఫిబ్రవరి05 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లకు కుదించి, కొత్తగా అమలు చేయబోతున్న చట్టాలను వెంటనే వ్యతిరేకించాలని




దేశవ్యాప్తంగా వామ పక్షాల పిలుపు మేరకు మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి వామపక్షాల నాయకులు సిపిఎం సిపిఐ సి ఐ టి యు ల నాయకులు నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బుధవారం వారు అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ పత్రాలను కాల్చి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి పార్లమెంటులో ఆమోదించుకొని ఎప్పుడైనా అమలు చేస్తామని సంకేతాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతామని అన్నారు. అంతేకాకుండా కార్మిక చట్టాలను నీరుగారుస్తూ తీసుకువస్తున్న కొత్త చట్టాల అమలులో కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేకపోతే తాము పోరాటాలకు సిద్ధం అవుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ స్వామి, సిపిఐ నాయకులు బపేష్, సిపిఎం నాయకులు ఈరన్న, విట్టల్,మైన, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ లబ్ధిదారులు లేరు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు**

**లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** ఎస్సీ వర్గాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఏలూరు




ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్రం మంత్రి డా. వీరేంద్ర కుమార్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చా రు. కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల కోసం వెంచర్ క్యాపి టల్ ఫండ్ పథకాన్ని 2015లో ప్రారంభించిందని, ఈ పథకాన్ని ఐ.ఎఫ్.సీ.ఐ, వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్ అమలు చేస్తోందని, ఎస్సీ విద్యార్థులు, పరిశోధకులు, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్స్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్స్ వంటి వాటిలో పని చేస్తున్న వారిని ప్రోత్సహించే లక్ష్యంతో 30 సెప్టెంబర్ 2020న అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ ప్రారంభించినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు.ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ కింద లబ్ధిదారులు లేరని కేంద్ర మంత్రి తెలిపారు.వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్. తన ఆన్లైన్ పోర్టల్ 'ఏవైఈ- మెంటర్' ద్వారా వివిధ పరిశ్రమలలో అనుభవజ్ఞులైన మెంటార్ల నుండి మెంటర్షిప్ ప్రోగ్రామ్ను అందిస్తుందని, ఏప్రిల్ 2022లో ప్రోగ్రామ్ ప్రారంభించినప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్లోని ఎస్సీ పారిశ్రామికవేత్తల అభ్యర్థనల ఆధారంగా ముగ్గురు వేర్వేరు మెంటార్లచే ఆరు మెంటర్షిప్ సెషన్లు నిర్వహించారని, ఈ కార్యక్రమం రాష్ట్రాలు, జిల్లాల వారీగా నిర్వహించలేదని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లోని తెలుగు మాట్లాడే ఎస్సీలకు ఈ పథకం గురించి అవగాహన పెంచడానికి బ్రోచర్లు తెలుగులో అందుబాటులో ఉంచినట్లు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు.

## సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో
# రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

**రూ.1కోటీ 14 లక్షలతో నిర్మించిన మేరెడ్డిపల్లిలో బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి సవితమ్మ**

**ఇచ్చిన హామీని నెరవేర్చా మేరెడ్డిపల్లికిరోడ్డునిర్మించా**

**గోరంట్ల ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గోరంట్ల మండల పరిధిలోగల మేరెడ్డిపల్లిలో రూ.1కోటి 14 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును బుధవారం మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సమయంలో మేరెడ్డిపల్లికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు వేయాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, బీటీ రోడ్డు నిర్మించి గ్రామానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. అలాగేత్వరలో రూ.8 కోట్లతో బూదిల వంతెన నిర్మాణం ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.






గోరంట్ల మండలంలో రూ.6 కోట్ల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, ఉచిత ఇసుక, మహిళలకు మూడు ఉచితగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. జగన్ చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుచేశామన్నారు. నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలో 8 కోట్లతో బూదిలి వంతెన నిర్మించబోతున్నట్లు మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోమశేఖర్, సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, పార్లమెంట్ కార్యదర్శి నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తం రెడ్డి, పచ్చ అశోక్, జవుకుల దిన్నె సుబ్బారెడ్డి, నిమ్మల శ్రీధర్,బీసీ సెల్ కార్యదర్శి గిరిధర్ గౌడ్ , బీరే వేణుగోపాల్ రాయల్, బెల్లాల చెరువు చంద్ర,వృషభ దేవుడు, అనుమోలు హరి, కురుమల జయరాం, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మేదర శ్రీనివాసులు, వెంకటాచలం, మేరెడ్డిపల్లి నరసింహారెడ్డి, నారపరెడ్డి, హరినాథ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# చెత్తాచెదారానికి నిలయాలుగా ప్రభుత్వ కార్యాలయాలు..!

### ప్రభుత్వ కార్యాలయాలా.... చెత్త చదరానికి నిలయాలా....!

**హొళగుంద ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ స్వచ్ఛ దివస్ అంటూ వారంలో ఒకరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమానికి పూనుకొని గ్రామస్థాయి నుండి పట్టణం మండలం జిల్లా రాష్ట్రం అనే తేడాలు లేకుండా పరిశుభ్రత వారోత్సవాలను ఏర్పాటు చేస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు సైతం ఏర్పాటు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పూనుకున్న ఈ స్వచ్ఛత హీ సేవ స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని సైతం తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు చెత్తాచెదారానికి నిలయాలుగా మారుతున్నాయి. ఇందులో భాగంగానే మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోటగా ఉన్న స్థానిక ఎంపీడీవో కార్యాలయం, గృహ నిర్మాణ శాఖ కార్యాలయం, సచివాలయం,ఎంఈవో కార్యాలయం ,స్థానిక తహసిల్దారు కార్యాలయం ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి అసలు ఇవి ప్రభుత్వ కార్యాలయాల చెత్తాచెదారం వేసే డంపింగ్ యార్డులా అన్నట్టు దర్శనం ఇస్తున్నాయి.అంతేకాకుండా స్థానిక మండలాభివృద్ధి కార్యాలయం వద్ద అన్ని గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రటరీలు ఉన్నా కూడా ఇంత చెత్త చెదారం ఉన్న, ఇవేమీ తమకేమీ పట్టవన్నట్టు ఎవరి పని మీద వారు వెళ్లి వస్తూ చెత్తాచెదారాన్ని సైతం లెక్కచేయకుండా అదే





చెత్తాచెదారం గుండా వెళ్లి వస్తూ తమ పని అలానే చెత్తలోనే తిరుగుతూ పని కాజేసుకుంటున్నారు. ఆయా కార్యాలయాలకు వచ్చే ప్రజలు సైతం అదే చెత్తాచెదారం నడుమ కార్యాలయాల వెంబడి తిరుగుతూ వారు సైతం వారి పని జరిగితే చాలు అన్న చందంగా, కార్యాలయం వద్ద ఉన్న చెత్త మాకెందుకులే అన్న రీతిలో ఆయా కార్యాలయాల ఆవరణలో వేసిన బెంచీలలో కూర్చొని మరీ వారి పనులను చేయించుకుంటున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే... చెత్త చెదారం వెంట నడుస్తూ, అధికారులు ఆ చెత్తాచెదారం వైపు ఎందుకు నిఘా వేయటం లేదని పలువురు కార్యాలయాలకు వచ్చేవారు మాట్లాడుకుంటున్నారు. కార్యాలయాలలో ఇంత మంది అధికారులు ఉన్న వారు రోజు నడిచి వెళ్లే కార్యాలయం వెలుపల బయట ఉన్న చెత్త వైపు ఎందుకు ఓ చూపు వేయకుండా పోతున్నారో.. అధికారులే చెప్పాలి... ఇప్పటికైనా ప్రజలు మాట్లాడే విధంగా కాకుండా కార్యాలయం వెలుపల ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రపరచి కార్యాలయాలకు కొత్త రూపురేఖలను తీసుకువస్తారా లేదా అదే చెత్త మధ్య తమ పనులను సాగదీస్తారా వేచి చూడాలి మరి...!

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### పదవతరగతి మరియు ఇంటర్ లో మంచి ఉత్తీర్ణత సాధించాలి:జయన్న

**గుంతకల్లు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం అని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న తెలిపారు.తిమ్మాపురం అంబేద్కర్





గురుకుల పాఠశాల లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇ.గిరిజ మరియు యమ్.మంజుళ మరియు స్కూల్ కమిటీ ఛైర్మన్ రాము ఆహ్వానం మేరకు బుధవారం గురుకుల పాఠశాల ను యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న మరియు కంబదూరు అగ్రికల్చర్ ఏ.పి.ఓ సుజాత సందర్శించి పాఠశాలలో మొక్కలు నాటారు.తదనంతరం ఏర్పాటు చేసిన మీటింగ్ లో పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జయన్న మోటివేషన్ స్పీచ్ ఇస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు ను గౌరవిస్తూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు చక్కగా విని మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మరియు మీ పాఠశాల కు మంచి తీసుకోరావాలని తెలిపారు.అనంతరం పాఠశాల సిబ్బంది స్కూల్ కమిటీ ఛైర్మన్ కలిసి జయన్న ఘనంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.చదువులో ప్రతిభ కనిబరిచిన విద్యార్థులకి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శాంత మరియు హెల్త్ సూపర్ వైజర్, మిగిలిన సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రకాష్, శ్రీధర్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి అంటే కూటమి అభ్యర్థిని

# ఎమ్మెల్సీగా గెలిపించండి: నల్లమిల్లి

**పెదపూడి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ డి ఎల్ ఆర్ కళాశాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింత




రామకృష్ణ అధ్యక్షతన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి దానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ జరగబోయే పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పట్టుభద్రులందరిపై ఉందన్నారు. గత 8 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి అంటే కూటమి అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎమ్మెల్సీ ఓటర్లు ప్రతి ఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు,లెక్చరర్స్, అనపర్తి నియోజకవర్గం ఎన్డిఎ నాయకులు,పెదపూడి మండల ఎన్డిఎ నాయకులు, తెలుగు మహిళలు, వీరమహిళలు,గొల్లల మామిడాడ గ్రామ ఎన్డిఎనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కండక్టర్ ప్రసాదరావుకి

# తెలుగు తేజం అవార్డు

**గోపాలపురం ఫిబ్రవరి 05సూర్య న్యూస్:** కవిత్వంలో సాహిత్యంలోనూ, చదరంగంలోనూ, బహుముఖ ప్రజ్ఞాశాలి కండక్టర్ ప్రసాద్ కితెలుగు తేజం అవార్డు రావడం



అభినందనీయమని, గ్రామస్తులు కొనియాడారు. పాన్ ఇండియా సోషియో,కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాజ మండ్రిలో జరిగిన గోదావరి ఉత్సమ్2025 లో కండక్టర్ డాక్టర్ కౌలూరి ప్రసాదరావుని 'తెలుగు తేజం' అవార్డు వరించింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గజల్ మ్యాస్ట్రో,మూడు గిన్నెస్ బుక్ రికార్డుల విజేత గజల్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రసాదరావుకి ఘనసన్మానం జరి గింది. కంకణము, కిరీటము, ముత్యలహారం, మెమెంటో, సర్టిఫికేట్లతో సత్కరించారు. ధర్మంచర కమ్యూనిటీ హాల్ లో, కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో బి.జె.పి.రాష్ట్ర కార్రవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక జ్యోతి ప్రజ్వలన చేయగా, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు బొర్రా గోపీమూర్తి విశిష్ట అతిథిగా విచ్చేసారు.ప్రత్యేక ఆహ్వానితులుగా పిఠాపురం సంస్థాన రాజవంశీకులు రాజారావు వేంకట మహీపతి రామరత్నరావు బహుదూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాహిత్యంలోనూ, చదరంగంలోనూ విశేష కృషి చేస్తూ,బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచ్చుకున్న కండక్టర్ ప్రసాదరావుని వేళ్ళ చింతలగూడెం గ్రామస్థులు, జంగారెడ్డి గూడెం ఆర్టీసి డిపోలోని సహోద్యోగులు ప్రశంసలతో ముంచెత్తుతూ, ప్రసాదరావు మరిన్ని, అవార్డులు, సత్కారాలు పొందాలని అభిలషిస్తున్నారు.

# బడనపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బడనపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో సాగు చేస్తున్న



పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేయడం జరిగింది. రైతులు పై పాటుగా కాంప్లెక్సు ఎరువులు వాడ రాదని అలాగే వేరుశనగ పంట పూత దశలో జిప్సం ఎకరాకు 200 కేజీలు వేసుకోవాలని సూచించడం జరిగింది. పురుగుల ఉధృతి బట్టి మాత్రమే పురుగు మందులు పిచికారి చేసుకోవాలని, అనవసరమంగా అధిక మోతాదులు వాడరాదని, దీనివల్ల మనుషుల ఆరోగ్యము మరియు నేల ఆరోగ్యము దెబ్బతింటుంది మరియు పెట్టుబడి ఖర్చు అధికమవుతుందని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ ఆ సంచాలకులు శ్రీ సనావుల్లా గారు మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, ఏఈఓ అశ్విని గ్రామ పట్టు సహాయకులు కమ్మన్న గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

### కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను

# రద్దు చేయుటం

### కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాయటమే - వామపక్షాల నాయకులు

**హొళగుంద ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లకు కుదించి, కొత్తగా అమలు చేయబోతున్న చట్టాలను వెంటనే వ్యతిరేకించాలని



దేశవ్యాప్తంగా వామపక్షాల పిలుపు మేరకు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో వామపక్షాల నాయకులు సిపిఎం సిపిఐ లతో పాటు కాంగ్రెస్ నాయకులు నిరస నను వ్యక్తపరిచారు. ఈ సందర్భం గా బుధవారం వారు స్థానిక బస్టాండ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ పత్రాలను కాల్చి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి పార్లమెంటులో ఆమోదించుకొని ఎప్పుడైనా అమలు చేస్తామని సంకేతాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెబుతామని అన్నారు. అంతేకాకుండా కార్మిక చట్టాలను నీరుగారుస్తూ తీసుకువస్తున్న కొత్త చట్టాల అమలులో కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని లేకపోతే తాము పోరాటాలకు సిద్ధం అవుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, సిపిఎం వెంకటేష్, కాంగ్రెస్ అమానుల్లా, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, సమీవుల్లా, భాష, పరశు రాం, హమాలీ సలీం ,కురువ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలో పోలీసుల కార్డన్ సెర్చ్





**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్** శ్రీశైలంలోని మాణిక్యమ్మ సెలచెంచు గిరిజన గూడెంలో శ్రీశైలం సీఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పోలీస్ సిబ్బందితోపాటు అటవీశాఖ రేంజర్ సుభాశ్, వారి సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేసి వారి వద్ద బాణాలను స్వాధీనం చేసుకున్నారు. కొందరు చెంచులు బాణాలతో చుట్టుపక్కల వారిని బెదిరిస్తున్నారని, శివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా వాటిని స్వాధీనం చేసుకొని, సారాయిపై కౌన్సెలింగ్ చేసినట్లు సీఐ తెలిపారు.

### కళాజ్యోతి సర్కిల్ నందు సిఐటియు ఆధ్వర్యంలో

# నిరసన కార్యక్రమం

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** ధర్మవరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జంగాలపల్లి పెద్దన్న ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు. సిఐటియు మండల కన్వీనర.జె.వి రమణ.చేనేత





కార్మిక సంఘం నాయ కులు భాష సిఐటియు మండల కో కన్వీనర్ టీ.అయుబ్ ఖాన్. ఏ మారుతి ఏపీ రైతు సంఘం జిల్లా నాయ కులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కార్మి క కోడులుగా కుధిస్తున్నారని.అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వాలు వాటిని కుదిస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నారని.కార్మిక చట్టాలు కుదించడం వలన కార్మికుల కనీస వేతనం అమలు కావడం లేదని. కార్మికులకు కమిటీలు పెట్టుకునే అవకాశం లేకుండా పోతున్నదని. కార్మికులు సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడానికి ఆంక్షలు విధిస్తున్నారని. పనిగంటలు పెంచుతున్నారని. ప్రభుత్వ సంస్థలలో కార్మిక సంఖ్యను తగ్గిస్తున్నారు. కార్మికులకు అవసరమైన సమ్మెకు వెళ్లే సమయాన్ని పెంచుతున్నారని. కార్మికుల సంఘం రిజిస్ట్రేషన్ సమయాన్ని పెంచుతున్నారని ఈఎస్.ఐపిఎఫ్ సౌకర్యం ఏర్పాటులో అలసత్వం చేస్తున్నారని లేబర్ కు అండగా నిలుస్తున్న లేబర్ ఆఫీసులు లేకుండా చేస్తున్నారని లేబర్ చట్టాలను వీలైనంత తగ్గించే ప్రయత్నంలో ఉన్నారని ,ప్రభుత్వ రంగ సంస్థలను నిరంతరం ప్రైవేట్ పరం చేసే పరంపర కొనసాగుతున్నదనిఅదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు గతంలో బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా కల్పించి ఆంధ్రప్రదేశ ను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కడం జరిగిందని ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా కల్పించాలని, ఎనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, కడప లో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, రాయలసీమకు నీటి సౌకర్యం కల్పించి కాలువలు ఏర్పాటు చేసి ప్రతి ఎకరంకు నీరు వెళ్లే విధంగా పిల్ల కాలువలు ఏర్పాటు చేయాలని ఆ విధంగా రాయలసీమను అభివృద్ధి పరిచే విధంగా చట్టాలు తీసుకుని రావాలని. నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని. నిరుద్యోగ సమస్య కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ .ఆదినారాయణ చేనేత కార్మిక సంఘం నాయకులు హరి.వెంకట స్వామి.ప్రజా సంఘాల నాయకులు బొగ్గు నాగరాజు,జయ, దస్తగిరి, చౌడమ్మ,జయమ్మ, ఫాతిమా లక్ష్మీదేవి,వరలక్ష్మి,గంగారత్న తదితరులు పాల్గొన్నారు.

# డయాగ్నొస్టిక్ సెంటర్‌లో దారుణం

### భర్త కళ్లెదుటే ప్రాణాలు కోల్పోయిన భార్య.

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్** ఏలూరు సుస్మితా డయాగ్నొస్టిక్ సెంటర్‌లో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది.సాధారణంగా ఎమ్మారైకి వచ్చిన వ్యక్తుల వద్ద ఎలాంటి మెటల్ వస్తువులు లేకుండా చూస్తారు సిబ్బంది. సదరు వ్యక్తి ఒంటిపై ఏదైనా మెటల్‌కు సంబంధించిన వస్తువులు ఉంటే రేడియేషన్ బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ కారణంగా ఎమ్మారై కోసం వచ్చిన వారి ఒంటిపై ఎలాంటి వస్తువులు లేకుండా చూస్తారు డయోగ్నొస్టిక్ సిబ్బంది. కానీ ఏలూరులోని సుస్మితా డయోగ్నొస్టిక్ సెంటర్‌లో మహిళ పట్ల సిబ్బంది ప్రవర్తించిన తీరు ఇప్పుడు సంచలనంగా మారింది. స్కానింగ్ ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో మహిళ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది.ఏలూరు రూరల్ మండలం ప్రత్తి కోళ్ళంక గ్రామానికి చెందిన నల్లగచ్చు రామతులసమ్మకు గతంలో వైద్యులు పేస్ మేకర్‌ను అమర్చారు. గత కొన్ని రోజులుగా ఆయుష్ ఆస్పత్రిలో మహిళ దయాలసిస్ చేయించుకుంటోంది.ఈ క్రమంలో రామతులసమ్మకు ఎమ్మారై తీయించుకోవాల్సిందిగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏలూరులోని





సుష్మిత డయాగ్నొస్టిక్ సెంటర్‌కు డాక్టర్ రిఫర్ చేశారు. కానీ ఇక్కడే డియాగ్నస్టిక్ సిబ్బంది చేసిన తప్పిదంతో మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఎమ్మారై స్కానింగ్‌కు ముందు మెటల్ డిటెక్టర్‌తో మహిళకు చెక్ చేయకుండానే స్కానింగ్ మిషన్‌లోకి మహిళను పంపించారు ఆస్పత్రి సిబ్బంది. మిషన్‌లోకి వెళ్లిన వెంటనే రేడియేషన్ ప్రభావంతో రామతులసమ్మ కొట్టుమిట్టాడింది. చివరకు రేడియేషన్ ఎఫెక్ట్‌తో స్కానింగ్ మిషన్‌లోనే ప్రాణాలు విడిచింది మహిళ.అయితే స్కానింగ్ మిషన్‌లో భార్య ఉక్కిబిక్కిరి అవుతున్న విషయాన్ని భర్త కోటేశ్వరరావు గుర్తించాడు. వెంటనే స్కానింగ్‌ను ఆపాలని సిబ్బందిని కోరారు. అయినప్పటికీ సదరు ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోలేదు. మహిళ స్కానింగ్ మిషన్‌లో కొట్టుమిట్టాతుండగానే స్కానింగ్‌ను కొనసాగించారు. దీంతో రేడియేషన్‌ను తాళలేక మహిళ మరణించింది. ఎమ్మారై స్కానింగ్ చేస్తున్న సమయంలోనే తన భార్య తన కళ్ళ ఎదుటే మృతి చెందిందంటున్న భర్త కోటేశ్వరరావు విలపించడం అక్కడి వారిని కంటతడి పెట్టేలా చేసింది. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్షపు ధోరణిపట్ల కోటేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని డయాగ్నొస్టిక్ సెంటర్ వద్ద భర్త ఆందోళనకు దిగారు. మరోవైపు ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో స్కానింగ్ సెంటర్‌లో మహిళ చనిపోయిన ఘటన జిల్లాలో సంచలనంగా మారింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్రధాని మోడీ వ్యాఖ్యలు గర్హనీయం

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి తులసిరెడ్డి

**వేంపల్లె ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్ అని ప్రధాని మోడీ వ్యాఖ్యలు గర్హనీయం, ఆక్షేపనీయమని ఏపి కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి



డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌ మత్వం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఆత్మ బలిదానం చేశారన్నారు. ఆ కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన త్యాగశీలి రాహుల్.. అలాంటి వ్యక్తిని అర్బన్ నక్సల్ అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ఏమీ చేయలేదని, అంతా తానే చేసానని మోడీ సొంత డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమన్నారు. బిజెపి పుట్టక ముందే భాక్రా నంగల్, నాగార్జున సాగర్ భారీ సాగునీటి ప్రాజెక్టులు, దుర్గాపూర్, భిలాయ్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించినట్లు వెల్లడించారు. ఎలక్షన్ కమిషన్, ఎల్ఐసి, బిహెచ్ఇఎల్, ఎయిమ్స్, ఐఐటి తదితర ప్రతిష్టాత్మకమైన సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థాపించినట్లు తెలిపారు. మోడీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిందని, పదేళ్ల కాలంలో రూ.140 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ప్రపంచ ఆకలి, సంతోష, మానవాభివృద్ధి సూచికల్లో అధ్వాన పరిస్థితిలో భారత్ ఉండడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనం అయిందని ధ్వజమెత్తారు.

# బలపనూరులో చిరుత పులి మృతి




**సింహాద్రిపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** నియోజవర్గం లో సింహాద్రిపురం మండలం బలపనూరు బి కొత్తపల్లి వద్ద చిరుత చనిపోయింది, స్థానికంగా ఉన్న భరత్ అనే రైతు పొలంలో ఆ మార్చిన కరెంట్ వైర్లను తగిలి ఐదు రోజుల క్రితం మగ చిరుత పులి చనిపోయినట్టు తెలుస్తోంది, సంబంధిత రైతు గుట్టుచప్పుడు కాకుండా లింగాల మండలం రామాపురం గుట్టల్లో పూడ్చిపెట్టారని తాజాగా అటవీ శాఖ అధికారులు చిరుత కళేబరాన్ని, వెలికి తీశారు, ఆడ చిరుత పులి పిల్లలు తప్పించుకొని తిరుగుతున్నాను, అనుమానిస్తున్న అధికారులు, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### ఆడ శిశువులను కాపాడదాం

# సృష్టిని రక్షిద్దాం

### వైద్యాధికారి డి.ఇందిరా ప్రియదర్శిని

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్ :** మండలం లోని వెంకటాపురం గ్రామం అంగనవాడి సెంటర్ నందు వైద్యాధికారి డి .ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో




బాల్యవివాహాలను అరికట్టాలని నినాదం తో ర్యాలీ నిర్వహించారు అదేవిధంగా లింగ వివక్షత మరియు బాల్యవివాహాల రద్దు పై అవగహన ర్యాలీ ని ఎస్ . పర్వీన్ ఆరోగ్య విద్యా బోధకురాలు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగపిల్లలకు 21సంవత్సరాలు సరైన వివాహం వయసు అని చిన్న వయసు లో వివాహం చేయుటవలన త్వరగా గర్భము వచ్చుట వలన గర్భస్రావం కలుగుట కడుపులోనే బిడ్డ చనిపోవడం నెలలు నిండకనే కాన్పు అగుట తక్కువ బరువు కల బిడ్డ పుట్టడం సమస్యల వలన తల్లికి బిడ్డ కి కూడా ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు . ఈ సమావేశం నందు ఆరోగ్య కార్యకర్తలు కవిత, ఆదిలక్ష్మమ్మ, అంగన్వాడీ కార్యకర్త పెద్దక్క మరియు ప్రజలు, ఆశాకార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థినికీ

# ప్రథమ బహుమతి

**వేంపల్లె ఫిబ్రవరి05 సూర్య న్యూస్:** మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థినికీ ప్రథమ బహుమతి సాధించింది. బుధవారం



జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక విద్యా వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పివి ఉష ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాం డెంట్ బిఎస్ రమణారెడ్డి వెల్లడించారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.మంగేశ్వర రావు చేతుల మీదుగా విధ్యార్థినికీ జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ సాదిక్ బాషా, జంతు సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, సుమన్ పాల్గొన్నారు.

### కాకతీయుల కాలం నాటి తుమ్మల చెరువును సందర్శించిన

# ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**అశ్వాపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తుమ్మలచెరువు గ్రామం లో గల కాకతీయులనాటి చెరువును సందర్శించి బోటు షికారు చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు



అధికారి బి రాహుల్ ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ సీతా రామ చంద్ర స్వామి దర్శించు కోవడానికి వచ్చిన భక్తులు పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి ఇష్ట పడతారని అందుకోసం ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన సంస్కృతిగా సంప్రదాయాలతో కూడిన మ్యూజియం త్వరలో ప్రారంభిస్తామని, అలాగే బొజ్జగుప్ప, కిన్నెరసాని లోని బోటు షికారు చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలని అన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలకై పోరాడుదాం

### ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)నూతన డివిజన్ కమిటీ ఎన్నిక

### సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.సత్యన్న

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.సత్యన్న పిలుపునిచ్చారు. బుధవారం నాడు స్థానిక ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు ఎమ్మిగనూరు డివిజన్ ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.సత్యన్న ,ఐ. ఎఫ్.టి యు జిల్లా నాయకులు బాలరాజు,పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ మునెప్ప మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ 11 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆ హామీపై స్పందన లేదని విమర్శించారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను కూడా ఊడగొట్టే స్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా కోట్లాదిమంది ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా రోడ్డున పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి సంతకం మెగా డీఎస్సీ పై నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పి ,నేటి వరకు హామీ




అమలు కాలేదని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన నాయకులు నేడు యువతను నట్టేట ముంచారని ఆరోపించారు. యువతకు ఎటువంటి షరతులు లేకుండా స్వయం పోషక చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి, తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఉన్న వలసలు నివారించి, ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ఏర్పాటు చేసి ,ఇక్కడ ఉన్న యువతకు స్థానిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఎమ్మిగనూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. కన్వీనర్ గా మునెప్ప, కో కన్వీనర్ గా అశోక్, కమిటీ సభ్యులుగా మనోజ్ ,స్వామి, ప్రభాస్ ,ప్రదీప్, అశోక్, అనిల్, రమేష్ ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు, ఏఐకేఎంఎస్ నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు.

### జయంతి ఉత్సవాలకు...

# 50 లక్షల మంజూరు

### రాష్ట్ర గిరిజన సాహకార సంస్థ డైరెక్టర్ రామవత్ రమేష్ నాయక్

**పామిడి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవమైనటువంటి సేవాలాల్ మారాజ్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకునేందుకు కూటమి



ప్రభుత్వం ఏకంగా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్ పాత్రికేయులు సమా వేశం నిర్వహించారు అనంతరం రమేష్ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సేవాలాల్ మహారాజ్ కోసం కచ్చితంగా ఉత్సవాలకు ప్రత్యేకంగా కేటాయిస్తామని చెప్పారు చెప్పిన వెంటనే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ రూపాయలు కేటాయించడం చాలా శుభ పరిణామం ఎందుకంటే గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉత్సవాలు జరిగినప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా స్వాహా చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన కూటమి ప్రభుత్వం మాత్రం 2019లో 25 లక్షల రూపాయలు కేటాయిస్తే వైయస్సార్ ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడు టి లకు దాదాపు 5 సంవత్సరాలలో 35000 దారి మళ్లించిన ఘనత గత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు ఇప్పటికైనా ఎప్పటికైనా రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే అందరికీ మంచి జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్ ,మనోహర్, శ్రీనివాస్ నాయక్ ,సురేష్ నాయక్, రవి నాయక్ శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ గౌడన్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ

### సంబంధిత రికార్డులు పరిశీలన
### లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయండి
### అధికారులకు జేసీ అదితి సింగ్ ఆదేశం





**వేంపల్లె ఫిబ్రవరి 05సూర్య న్యూస్:** మండల కేంద్రమైన వేంపల్లెలోని రేషన్ గౌడన్ ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తనిఖీ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ హరినాథ్ రెడ్డి, సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ లతో కలిసి పలు రికార్డులను జేసీ పరిశీ లించారు. అలాగే సంబంధిత వివరాలను గౌడన్ల డీటీ శివప్రసాద్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పౌర సరఫరాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం చింతలమడుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, ప్రభుత్వం ద్వారా అందుతున్న బియ్యం సక్రమంగా సరఫరా అవుతుందా అని హెచ్ఎం ని అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

### హై స్కూలుకు ఎస్‌బిఐ రూ.5 లక్షలతో

# ఫర్నిచరు వితరణ

**ఆలమూరు ఫిబ్రవరి 05సూర్య న్యూస్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజమహేంద్రవరం రీజినల్ ఆఫీస్ వారు సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ఆర్ నిధుల నుంచి అంబేద్కర్







కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.5 లక్షల విలువైన పర్నిచర్ ను అందించారు. హై స్కూల్ విద్యార్థులకు అవసరమైన 18 బెంచీలు,రెండు కంప్యూటర్లుతో పాటు నాలుగు బీరువాలు, పది ఉపాద్యాయుల టేబు ల్స్, కుర్చీలు,మైకు సిస్టమ్ వంటివి బుధవారం రీజనల్ మేనేజర్ తాడపత్రి శ్రీనివాస్ పాఠశాల హెచ్ఎం భమిడి పాటి శివరామమకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడు తూ తమ రీజన్ పరిధిలో 43 బ్రాంచ్ లు ఉన్నప్పటికీ సుదీర్ఘకాలంగా చెముడులంకలో ఉన్న బ్రాంచ్ ఎంతోమంది ఖాతాదారులతో కొనసాగుతుందన్నారు. అందుకనే ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు మెరుగైన సౌకర్య కల్పించాలనే ఉద్దేశంతో చెముడులంక హైస్కూల్ ను ఎంపిక చేసుకున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులంతా వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్తును సాధించాలన్నారు. ఈ పాఠశాలకు మరిన్ని సేవా కార్యక్రమం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.తమ స్కూల్ కి ఫర్నిచర్ అందించినందుకు కృతజ్ఞతగా రీజల్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్బిఐ హెచ్ఆర్ మేనేజర్ పవన్ కుమార్, చెముడులంక బ్రాంచ్ మేనేజర్ వెంకట రమణ లను హై స్కూలు ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, స్కూల్ పిసి కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రాము,స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ తిర్నాతి వెంకటేశ్వర రావు(శ్రీను),టిడిపి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రాంబాబు,పాలూరి అర్జున్, గ్రామ పెద్దలు నాగిరెడ్డి సత్యానందం, గుండుమళ్ల రాంబాబు,ఉంగరాల బాబులు,లంకలపల్లి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెండేకల్లులో ఉచిత కంటి పరీక్షలు



**పెద్దపప్పూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** మండల పరిధి లోని పెండేకల్లు గ్రామం లో అంగన్ వాడి కేంద్రంలో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వనివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 23 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇద్దరికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.కార్యక్రమం లో పెండే కల్లు యం.పి.పి. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.కేశవ రెడ్డి , అంగన్ వాడి టీచర్ యం. శకుంతల, ,ఆయా వీ.ప్రభావతి ,ఆశా కార్యకర్త గట్టు మాణిక్యమ్మ తదితర సిబ్బందిపాల్గొన్నారు.

# సుకుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలంటూ వైసీపీ నేతలు డిమాండ్

### వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన వైసీపీ నేతలు

**కావలి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** కావలిలో వైసీపీ నాయకులు సుకుమార్ రెడ్డి తీరు బాగోలేదంటూ, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలపాలంటూ మాజీ మంత్రి కాకాణికి వినతిపత్రం అందజేశారు .కావలి నియోజకవర్గం అల్లూరు బోగోలు దగదర్తి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు బుధవారం మంత్రి కాకాని నివాసంలో భేటీ అయ్యారు గత కొద్ది నెలల నుండి కావలి పట్టణంలో అక్రమ లేఔట్ ల పై జరుగుతున్న రగడకు ఆజ్యం పోస్తూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై బురద జల్లుతో ప్రెస్మీట్ నిర్వహించారంటూ మండిపడ్డారు ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రిని కోరారు.అక్రమ లే అవుట్ల రూపంలో అక్రమంగా సంపాదించుకుని నేడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిపై నిందలు మోపడం పట్ల వారు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కె అండగా నిలబడుతున్నామన్నారు. టీడీపీ నాయకులతో కుమ్మక్కయ్ తన అక్రమ లే అవుట్లు కాపాడుకోవడానికి కేవలం మా మాజీ ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేస్తున్నాడని, అంతేకాకుండా




కావలి నియోజక వర్గంలో వైసీపీ నాయకుల మధ్య చిచ్చు రేపుతున్నాడని ఇవన్నీ మాకు సమ్మాతంగా లేవని తక్షణమే మన్నెమాల సుకుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఇందుకు సానుకూలంగా స్పందించిన వైఎస్ఆర్సిపి మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అధిష్టానం దృష్టికి పంపిస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు అల్లూరు మండల కన్వీనర్ నీలం సాయి ,జడ్పిటిసి జంపాన్ని రాఘవులు ఎంపీటీసీలు సుందర్రాజు కావలి వైఎస్ఆర్సిపి నాయకులు పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమర్ల పూడి వెంకటనారాయణ దామిశెట్టి సుధీర్ నాయుడు ఆత్మకూరు రాజేష్ వెంకటేశ్వర్ రెడ్డి ,చెన్ను ప్రసాద్ రెడ్డి ,బీదర్ రమేష్ మహేష్ నాయుడు ,కావలి రూరల్ నాయకులు వావిలాల తిరుపతి బోగోలు వైఎస్ఆర్సిపి నాయకులు తుమ్మల రమణయ్య కళ్యాణ్ ,కిరణ్ వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

### మోడీ నియంత పాలనగా తీసుకొచ్చిన
# మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

**సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతరం సురేష్**



**అశ్వాపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ, సిపిఎం, ప్రజాపంద పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి అనంతరం సురేష్ మాట్లాడుతూ ఈనెల ఐదున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ క నల్ల చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** మండల పరిధిలోని మలసముద్రం పంచాయతీలోని పూలచెట్లపల్లి మరియు జక్కసముద్రం గ్రామాలలో ఉపాధి నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ సువర్ణ అశ్వర్థరెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి కాంట్రాక్టర్ రమణారెడ్డి డీఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి, మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 05సూర్య న్యూస్** ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన బుధవారం తెల్లవారు జాము నుంచి కాకినాడ



నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా 11వ సర్కిల్లో 37వ డివిజన్ అంబేద్కర్ భవనం ప్రాంతంలో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతోంది వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఏడో సర్కిల్ అన్నమ్మఘాటీ సెంటర్ 26 డివిజన్లలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందికి కమీషనర్ పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె టి సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ దళే పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా గ్రామీణ రహదారులు

**దేవనకొండ ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** మండలంలోని గ్రామీణ రహదారులు మరీ ఘోరంగా తయారయ్యాయి. ఆ గ్రామాలకు వెళ్లాలంటేనే నరకప్రాయంగా మారింది.



దేవనకొండ మండలంలోని కుంకనూరు గ్రామానికి ఉన్న రోడ్డు కాస్తా.. గుంతలు.. గుంతలుగా మారింది. ఈ రోడ్డుకు ఆనుకోని కంపచెట్లు విపరీతంగా పెరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పూర్తిగా శిథిలమైంది. ఈ రోడ్లు మొత్తం గుంతలే. పాలకులు, అధికారులు స్పందించి.. గ్రామాలకు రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### బచ్చు వెంకటరమణ ఆధ్వర్యంలో
# రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**అశ్వాపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామంలో టీపీసీసీ ఆదేశాల మేరకు బుధవారం బచ్చు



వెంకటరమణ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రం కుటుంబ సమగ్ర సర్వేలో బీసీ కులాలకు న్యాయం జరిగిందని బీసీలు46.25 వాటా కనిపిస్తూ దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉందని ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మల్లెల మడుగు కాంగ్రెస్ పార్టీ పంచాయతీ అధ్యక్షులు బరాష్ సంపత్, ప్రధాన కార్యదర్శి తూము పెద్ద రాఘవులు, సామకూరి వెంకన్న, ఏసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ నరసింహారావు, ఆవుల రవి, బేతం బాబు, గొడ్ల, నాగేశ్వరరావు, పదం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లల మామిడాడ గ్రామంలో జరిగే తీర్థం పై ఎస్ పి ఆదేశాలు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** కాకినాడ జిల్లా ఎస్ పి బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం కాకినాడ సబ్ డివిజన్ ఎస్ డి పి ఒ (ఎ ఎస్ పి ) పాటిల్ దేవరాజ్ మనీష్ ఐపీఎస్



గొల్లల మామిడాడ గ్రామంలో సూర్యనారాయణ టెంపుల్ సందర్శించి సెంటర్ లో ఎనిమిదో తారీఖు నాడు జరిగే తీర్థం గురించి పెదపూడి ఎస్సై కి మరియు కమిటీ మెంబర్స్ కి కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఏ ఎస్ పి మాట్లాడుతూ సూర్య భగవానుడు ఆశీస్సులు ప్రజలపై ఎప్పుడు ఉండాలని సంతోషంగా తీర్థం జరుపుకోవాలని ఎటువంటి జూద కార్యక్రమాలు డాన్స్ ప్రోగ్రాం అనుమతులు లేవని తెలిపారు. కాకినాడ నుండి అనపర్తి బిక్కవోలు రాయవరం రాజమండ్రి వైపు వెళ్లే వెహికల్ పెద్దాడ వద్ద డైవర్ట్ చేయబడనిఅదేవిధంగా అనపర్తి బిక్కవోలు రాయవరం రాజమండ్రి నుంచి వచ్చే వాహనాలు గండ్రేడ్ గ్రామం వద్ద డైవర్ట్ చేయబడునని తెలిపినారు. మద్యం తాగి గొడవల్లో పాల్గొంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

### యువత నైపుణ్యాలను పెంపొందించుకుని...
# ఉపాధి అవకాశాలను పొందాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 05సూర్య న్యూస్** : యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా




కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు....గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు .గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 18-45సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్





మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఎలక్ట్రికల్ హెరీమ్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అంది పుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. నైపుణ్యానికి తోడుగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి డిఆర్డిఎ, మెప్మా, బ్యాంకింగ్ రంగాల్లో చాలా పథకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని, యువత తమ జీవితాల్లో పురోభివృద్ధి సాధించి, తమ కుటుంబాలకు తోడుగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ, యువకులకు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి, వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . జనరల్ మేనేజర్




ఐ.పాండురంగ మితన్ తాయ మాట్లాడుతూ గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1982వ సంవత్సరం నుండి ఈ సంస్థ ద్వారా యువతీ, యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, నూతనంగా నిర్మించిన ఈ భవనం ద్వారా మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు . శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలలో ఆకట్టుకున్న ధర్మవరం
# మానస నృత్య కళాకేంద్రం ప్రదర్శన

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన మానస నోకియా కళాకేంద్రం బృందం చిత్తూరు జిల్లాలోని తిరుమల పుణ్యక్షేత్రంలో రథసప్తమి సందర్భంగా






బ్రహ్మోత్సవాల యొ క్క కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసా యి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన మానస నోకియా కళాకేంద్రం బృందం వారు ఆలపించిన పాటలు, వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మానస నృత్య కళా కేంద్రం గురువు మానస మాట్లాడుతూ తిరుమలలో ఇటువంటి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి మాకు ఆహ్వానం అందడం జరిగిందని అందుకే ఈనెల నాలుగవ తేదీన తిరుమలలో ప్రదర్శన ఇవ్వడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువు మానస వెంకటేశ్వర స్వామి వేషధారణలోనూ కృష్ణ అన్నమయ్య వేషధారణ అందర్నీ అలరారించాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 25 మంది శిష్య బృందం పాల్గొనడం జరిగిందని తెలిపారు. తదుపరి బృంద నాట్యంతో పాటు కోలాట ప్రదర్శనలతో కూడా తాము నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వామివారి ఆశీర్వాదంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని తిరుమల దేవస్థానం వారు మాకు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు
### జ్యోతుల నవీన్ చేతులమీదుగా 50,000 విరాళం
# అందించిన పైల శ్రీనివాసరావు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ స్వగృహంలో గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన జ్యోతుల నెహ్రూ



అనుచరుడు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పైల శ్రీనివాసరావు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 50,000 విరాళం ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా 50 వేల రూపాయలు విరాళం అందించామని నియోజవర్గంలో మెగా డిఎస్ సీ కోచింగ్ సెంటర్ పెట్టడం నియోజవర్గం ఆడపిల్లల పెళ్లిళ్లకు 20,000 పెళ్ళికానుక అందించడం వరద బాధితులకు సహాయం పాఠశాలలకు మౌలిక వసతుల వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పౌండేషన్ కు 50,000 విరాళం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిటికల పాండు, పలివెల బాబి, కొండపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కాలనీలల్లోని దళితుల సమస్యలను గుర్తించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఫిబ్రవరి 04 సూర్య న్యూస్ :** ఎస్సీ ఎస్టీ కాలనీలో నూతనంగా ఎంపికైన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహార చెల్లింపు తదితర సమస్యలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, నాగ నవీన్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతోపాటు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో కమిటీ సభ్యులు సందర్శించి దళితుల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా పేద దళిత వర్గాలకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం ఇటీవలనే నిధులు మంజూరు చేసిందని ఆసక్తిగల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి రుణాలు పొందేందుకు కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో సూచించిన 17 కేసులకు సంబంధించిన కేసుల వివరాలను క్షుణ్ణంగా






అధ్యయనం చేయాలన్నారు. కమిటీ సభ్యులు తమ పరిధిలోని అన్ని సంక్షేమ హాస్టల్లో టాయిలెట్లు, త్రాగునీరు, ఇతర మౌలిక వసతులపై సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. కమ్యూనిటీ భవన నిర్మాణాల స్థానాలలో పిల్లలకు ఉపయోగపడే వాటిపై దృష్టి పెట్టాలన్నారు. 2022 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2024 వరకు 232 కేసులు ఎఫ్ఐఆర్ నమోదు కాగా 380 మంది బాధితులకు సంబంధించి 5.19 కోట్ల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే అక్టోబర్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు 40 కేసులు నమోదు కాగా 60 మంది బాధితులకు 63 లక్షల రూపాయలను పంపిణీ చేశామని కలెక్టర్ కమిటీ సభ్యులకు వివరించారు. ఇంకా 21 కేసులకు సంబంధించి కోటి రూపాయల పరిహార ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల పట్టణంలో బొమ్మల సత్రం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చుట్టూ సుందరీకరణ, మున్సిపల్ టౌన్ హాల్ లేదా చిన్న చెరువు కట్ట ప్రదేశాలలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకొని ప్రతిపాదనలు వారంలోగా ఇవ్వాలని కమిటీ సభ్యులను సూచించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులు, ఇందుకు సంబంధించిన సాక్షులను కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తూ నిజమైన కేసులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిజ నిర్ధారణ కేసులకు శిక్ష పడితే నేరాలు తగ్గుముఖం పడతాయని ఎస్పీ తెలిపారు.

**సఫాయికర్మాచార్యుల సమస్యలను పరిష్కరిస్తాం..** సఫాయి కర్మచారులకు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. చెల్లిస్తున్న జీతాలలో ప్రావిడెంట్ ఫండ్ పోను చెల్లిస్తున్న జీతభత్యాలు స్లిప్పులను కర్మచారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ, ఆస్పత్రులు, దేవాలయాలలో సఫాయి కర్మచార్యులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి,. డిఎంహెచ్వో వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫ్రూల, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యారంభదశ సంరక్షణ విద్యపై అవగాహన

**ప్రతినెల 5న అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించాలి**

**ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత**

**వేంపల్లె ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** బాల్యం ఆరంభదశ సంరక్షణ, విద్యపై వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.



బుధవారం మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డకు 6 సంవత్సరాలు వచ్చేసరికి మెదడు అభివృద్ధి 90 మేర అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ సమయంలో బిడ్డ శారీరక ఎదుగుదల చాలా ప్రాముఖ్యత వహిస్తుందన్నారు. 0-6 ఏళ్లు గల పిల్లల దశను బాల్య ఆరంభ దశగా గుర్తిస్తామని, పెరుగుదల పర్యవేక్షణను ప్రతినెల బరువు, ఎత్తును తీయడం ద్వారా తెలుస్తుందన్నారు. వయసుకు తగిన బరువు, ఎత్తు..అలాగే ఎత్తుకు తగిన బరువు ఉంటే బిడ్డ శారీరక, మానసిక అభివృద్ధిని అంచనా వేయవచ్చన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా బిడ్డ బరువు, ఎత్తు తీయించి, పెరుగుదల దశను ప్రతి తల్లి తెలుసుకోవాలని సూచించారు. బిడ్డ పెరుగుదల, పోషణ పర్యవేక్షణ పట్ల తల్లి జాగ్రత్త వహించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా అందే పోషక పదార్థాలు తప్పకుండా పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

### ఎస్సి వర్గీకరణ లాగే...

## ఎస్టీ వర్గీకరణ చేపట్టాలి

**మహబూబాబాద్ ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని కోదండ రామచంద్ర స్వామీ ఫంక్షన్ హాల్ నందు ఆదివాసిహక్కుల పోరాట సమితి తుడుందెబ్బ



మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం వహించగా,ఈ సమావేశానికి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ లాగే ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు.లేని యడల తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చెపడతామన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమల శివకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు,కార్యదర్శులు భీమల గోపాల్,వాసం వెంకన్న,గట్టి వెంకటేశ్వర్లు,చింత సమ్మయ్య,సువర్ణపాక లక్ష్మయ్య పాల్గొన్నారు.ఈ సమావేశంలో బయ్యారం మండల కమిటీ మార్పులు చేశారు.మండల అధ్యక్షులుగా అల్లెం కృష్ణను,ప్రధాన కార్యదర్శిగా తోలేం మురళిని,ఉపాధ్యక్షులుగా బొల్లి మల్సూర్,కుంజ విక్రమ్ ను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఆదివాసి మహిళా సంఘం జిల్లా సదస్సు గూడూరు మండలం కేంద్రంగా ఫిబ్రవరి 27న నిర్వహించాలని తీర్మానించారు.అదే విధంగా మహబూబాబాద్, కేసముద్రం, గూడూర్ తుడుం దెబ్బ మండల కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కమిటీ సమావేశంలో తీర్మానించారు.ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు ఈసం నాగేఈశ్వర్ రావు, శ్యామ్ రావు, అల్లెం హరీష్, ఇర్ప శ్రీధర్, వజ్జ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

### అపస్మా నూతన కార్యవర్గ వైస్ ప్రెసిడెంట్గా

## పన్నీరు రాజశేఖర్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 05సూర్య న్యూస్:** గుంటూరులో కేఎల్ యూనివర్సిటీ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ అద్ ఎయిడెడ్ స్కూల్స్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అపుస్మ



నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గం అంతా కలసి అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మక్కా హై స్కూల్ కరస్పాండెంట్ పన్నీరు రాజశేఖర్ ని అపోస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా పన్నీరు రాజశేఖర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించి బాధ్యతను అప్పచెప్పిన ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్ కి అన్నమయ్య ఆపుస్మ ప్రెసిడెంట్ వి ఆర్ రెడ్డి కి ఎంవి రామచంద్రారెడ్డికి మిత్రులకు ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### మహిళలు తీసుకున్న అప్పులను...

## రికవరీ పూర్తి స్థాయిలో చేయాలి

**: డిఆర్డిఏపిడి. మూర్తి**

**గోపాలపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలు తీసుకున్న అప్పుల నుండి పూర్తిస్థాయిలో రికవరీ జరిగేలా పురోగతి సాధించాలని డి ఆర్



డి ఎ పి డి ఎస్ మూర్తి అన్నారు . డ్వాక్రా కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. మండల సమైక్య అధ్యక్షురాలు కాకర్ల రామ తులసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఆర్డిఏ పిడి మూర్తి మాట్లాడుతూ కొన్నేళ్లుగా మండలంలో లక్షలాది రూపాయలు అప్పులు తీసుకున్న వారు చెల్లింపుల మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని అన్నారు. పలు పథకాలు నుండి అప్పు తీసుకున్న వారిపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా అప్పు తో పాటు వడ్డీని వసూలు చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా సిఐఎఫ్ లో 27, 88,133/, వివో ఆర్ ఎఫ్ లో ఆరు లక్షల 87 వేల 759/, స్త్రీనిధిలో రెండు లక్షల 70 వేల రూపాయలు అప్పులు అన్నారు. ప్రభుత్వ%శీ% ప్రతి ఇంటికి సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేస్తుందని అన్నారు. నారీశక్తి పథకంలో జిల్లా వ్యాప్తంగా 40 వేల మంది మహిళలను ఆర్థికంగా బోలోపేతం చేయడానికి ప్రణాళికలు రూపొందించమన్నారు. అసంఘటిత కార్మికుల కోసం ఈ సీఎం పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది అన్నారు.ఈ పథకంలో భాగంగా 18 సంవత్సరాల పైబడి 59 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కు లింక్, ఫోన్ నెంబర్ తోపాటు బ్యాంకు ఖాతాను ఈ సేమ్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గోపాలపురం గోకవరం కోరుకొండ అనపర్తి మండలాలు రికవరీ విషయంలో పూర్తిగా వెనుకబడి ఉన్నాయి అన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి నెల 5న సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రగతితో పాటు పురోగతిపై దృష్టి సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం రోజూమాణిక్యం సీసీలు సీఏలు స్వయం సహాయక సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మండల సమైక్య పాలకవర్గ సభ్యురాలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లులను తక్షణమే రద్దు చేయాలి

**దేవనకొండ ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఏఐటీయూసీ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలియజేసి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏం. నరసరావు లు మాట్లాడుతూ... లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినదని కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోనూ బయట ఎటువంటి చర్చ జరగకుండా 2019 వేతనాలు కోడును 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్



ను సామాజిక భద్రత, వృత్తి భద్రత ఆహారం మరియు పని పరిస్థితుల కోడు ల ను ఆమోదించింది. రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదముద్ర పొందింది, రూల్స్ ఆమోదించి మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా అమలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. తక్షణమే4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష, ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల నేతలు బడే సాహెబ్ రాఘవేంద్ర లక్ష్మణస్వామి మా భాష కృష్ణ రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలి

**కుక్కునూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం నాడు




సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు కుక్కునూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ వద్ద నిరసన తెలియ జేసారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ కేంద్రం కుట్రపూరితంగా కార్మికులకు వ్యతిరేకంగా,పెట్టుబడు దారులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ కోడ్లు దుర్మార్గం అని అన్నారు. కార్మికులు వారి హక్కులను తీసివేయడానికి,వారి సమస్యలపై ప్రభుత్వాని అడగనివ్వకుండా,పని గంటలు తగ్గించి,వారికి సంఘాలే లేకుండా చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది,ఈ నిర్ణయం మార్చుకోక పోతే బారి మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిరంతరం కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం కోసం ప్రయత్నాలు చెస్తుందని అందులో భాగంగా గానే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేసింది అని అన్నారు. కనీస వేతనాలు ఊసే లేకుండా ప్రభుత్వం చేస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కనీస వేతనాలు అమలు చేసేదానికి అవసరమైన బడ్జెట్ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో పోరాటాలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సిఐటియు మండల సహాయ కార్యదర్శి తిరోజుల సురేష్, సరియం హరినాద్,అన్నపూర్ణ, మాధవి, రమణ,దుర్గ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలక్షేత్రంలో ప్రమాదవశాత్తు...

## విద్యుత్ కార్మికుడు మృతి

**కరెంట్ స్తంభంపై పనిచేస్తుండగా విద్యుదాఘాతం**



**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో దేవస్థానం టెండర్ ప్రాతిపదికన చేపడుతోన్న విద్యుత్ లైన్ ఏర్పాటు పనుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా రామాపురం గ్రామానికి చెందిన కార్మికుడు కృష్ణ(32) స్తంభంపై కరెంట్ పని చేస్తుండగా అనూహ్యంగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. విద్యుత్ స్తంభంపైనే పడిపోయాడు. విషయం తెలుసుకున్న అధికారులు విద్యుత్ కార్మికుడిని కరెంట్ ఫోల్ మీద నుంచి దించి దేవస్థానం వైద్యశాలకు తరలించారు. విషమ పరిస్థితిలో ఉన్న విద్యుత్ కార్మికుడిని కాపాడేందుకు దేవస్థాన వైద్యశాల వైద్యులు అన్నిరకాలుగా ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో విద్యుత్ కార్మికుడు మృతి చెందాడు.

## ప్రధానోపాధ్యాయుడు పై సస్పెన్షన్ వేటు

**గోరంట్ల ఫిబ్రవరి05 సూర్య న్యూస్ :** గోరంట్ల గ్రామ 2వ వార్డు పరిధిలో వంక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న జి.నాగేశ్వరరావు పై విద్యార్థినుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మంగళవారం గోరంట్ల పోలీస్టేలో ఫోక్సో (బాలికల లైంగిక వేధింపుల నిరోధక చట్టం) కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. గోరంట్ల మండల విద్యాశాఖ అధికారులు 1,2 జాన్ రెడ్డప్ప, గోపాల్ ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా ప్రధానోపాధ్యాయులు జి. నాగేశ్వరరావు ప్రతి దినం మద్యం, గుట్కా సేవించి పాఠశాల విధులకు హాజరవుతూ విద్యార్థునుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు వారిని వేధింపులకు గురి చేస్తున్నట్లు వారి విచారణలో వెల్లడైందని దీనిని అనుసరించి, ఎంఈఓ 1,2 ల విచారణను పరిగణలోకి తీసుకొని బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి. కృష్ణప్ప ప్రధానోపాధ్యాయుడు జి.నాగేశ్వరరావు పై సస్పెన్షన్ విధించారు. సదరు అంద ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు పై మంగళవారం ఫోక్సో చట్టం 2012 క్రింద సర్కిల్ ఇన్స్పెక్టర్సు బోయ శేఖర్ కేసు నమోదు చేసిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యల కింద ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు పై సస్పెన్షన్ విధిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సస్పెన్షన్ కొనసాగినంత కాలం ప్రధానోపాధ్యాయుడు సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా పట్టణం వదిలి వెళ్ళటానికి వీలు లేదని ఆయన స్పష్టం చేశారు. సస్పెన్షన్కు గురైన ప్రధానోపాధ్యాయుడు తన సస్పెన్షన్ కాలవ్యవధిలో సబ్సిస్టెన్సీ( జీవనాధార బత్యం) పొందుటకు అర్హత ఉందని ఆయన తెలిపారు.

### కొత్తకోట ఈర్లదిన్నె గ్రామాలలో

## పొలం పిలుస్తోంది

**సి బెళగల్ జనవరి0 5 సూర్య న్యూస్ :** మండలంలోని కొత్తకోట మరియు ఈర్లదిన్నె గ్రామ రైతు భరోసా సేవా కేంద్రాల్లో మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గ్రామాల రైతులకు, రాబోయే ఖరీఫ్ సీజన్లో చేసుకోవాల్సిన వ్యవసాయ పద్ధతుల గురించి, వివరించారు.భూసార పరీక్షల విధానాన్ని తెలియజేశారు. అదేవిధంగా ఏప్రిల్, మే మాసాలలో వేసవి దిక్కులు దుక్కుకోవాలని తెలియజేశారు. రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు ఈ కేవైసీని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు, ఎంపిఓలు చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు మరియు రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# లింగ సమానత్వ ప్రపంచాన్ని సృష్టించాలి

**ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో అవగాణ శిబిరం**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,ఉన్నత విద్యను అభ్య సించడానికి, విభిన్న రంగాలలో ఉపాధిని పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను వారికి అందించడం కోసం 'ఎన్జీవో వాయిస్ 4 గర్ల్స్' స్థాపించబడింది. అకడమిక్,నాన్- అకడమిక్ విద్య రెండింటికీ ప్రాధాన్యత నిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాయి.'వాయిస్ 4 గర్ల్స్' అమ్మాయిలకు, అబ్బాయిలకు ఈ సమాచారం అందిచడం, ఆర్థిక,సామాజిక అసమానతల హాని కరమైన చక్రాలను విచ్ఛిన్నం చేయడంతో సరిపోదని అభిప్రాయపడ్డారు.ఈ ప్రయాణంలో అబ్బాయిలు కూడా నేర్చుకోవలసిన విషయాలు చాల ఉన్నాయని గమనిస్తూ వారికి కూడా ఈ విద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.యుక్త వయస్సు అనేది వారి జీవితంలో అత్యంత గందర గోళంగా,కష్ట తరమైన సమయంలో వారు సవాళ్లను,మార్పులను ఎదుర్కోవటానికి అబ్బాయిలకు క్లిష్టమైన సమాచారం ఉండదు.అందువల్ల సంవత్సరానికి రెండు సార్లు కార్యాచరణ ఆధారిత విద్యా శిబిరాలను నిర్వహించడం ద్వారా కౌమార దశలో ఉన్న అబ్బాయిలకు కూడా ఈ సమాచారాన్ని అందిస్తుంటుంది.గత దశాబ్దంలో 'వాయిస్ 4 గర్ల్స్' భారత దేశంలో 2,70,000 మంది కౌమార దశకు చేరుకుంది.వాయిస్ 4 గర్ల్స్ ప్రస్తుతం ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఇరుసులాపురం) ప్రిన్సిపల్ ధనసరి కోటయ్య ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్నారు.62 బాలురు ప్రస్తుతం ఈ శిబిరానికి హాజరువుతున్నారు.బాలుర కోసం 'బాయ్స్ 4 చేంజ్' క్యాంప్ లో మొత్తం రెండు దశలుగా




నిర్వహిస్తారు. ప్రస్తుతం మొదటి దశను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం మొదటి శిబిరాన్ని ఓంకార్ మినియర్ (ఎఫ్సి) ,మనోజ్ కుమార్ (సీసీ),శివ కుమార్ (సీసీ),విశాల్ రమాకాంత్ (సీసీ) ఆధ్వర్యంలో శిబిరం మొదటి దశలో అబ్బాయిలు తమ గురించి, వారి శరీరాలు, పరిసరాలు, ఆరోగ్యకరమైన సంబంధాలు,విద్య,లింగం, హింస మరియు హక్కులు మొదలైన వాటి గురించి నేర్చుకున్నారు. ఇది వారిని నాయకులుగా ఎదగడానికి, మార్పు తెచ్చేవారిగా వీలు కల్పిస్తుంది. లింగ సమానత్వం కోసం వారిని సిద్ధం చేసింది.బాయ్స్ 4 చేంజ్ ప్రోగ్రామ్ యొక్క మొదటి దశలో 10 రోజులలో హక్కులు,బాధ్యతలు,లింగం, లైంగికత, మానసిక ఆరోగ్యం, లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అంశాలను మరింత లోతుగా పరిశోధించడం ద్వారా ప్రస్తుత పరిజ్ఞానాన్ని రూపొందించుకుంటారు. సూపర్ నోవా శిబిరం లింగ-సమాన ప్రపంచాన్ని సృష్టించేందుకు పని చేసే లింగ రాయబారులను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది.10 రోజుల కార్యకలాప-ఆధారిత శిబిరం వినోదభరితమైన శక్తినిచ్చేవిగా నిండిపోయింది. లింగ-సమాన సమాజాన్ని నిర్మించడంలో సహాయ పడటానికి విద్యార్థులు తమ గురించి బాధ్యతల గురించి మరింత అవగాహనఉంటారు. వాయిస్ 4 గర్ల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా, అనూషా భరద్వాజ్ మాట్లాడుతు అబ్బాయిలు వాయిస్ 4 గర్ల్స్ యాక్టివిటీ బేస్డ్ క్యాంప్ లకు హాజరైనప్పుడు వారు తమ చుట్టూ ఉన్న చాలా మూఢనమ్మకాలు, పద్ధతులను ప్రశ్నించడం ప్రారంభిస్తారు. అబ్బాయిలు, అమ్మాయిలుల ఏడవ కూడదని,త్వరగా పెళ్లి చేసుకోవాలని అమ్మాయిలను ప్రతిదాన్ని ప్రశ్నిస్తారు.లింగ సమాన ప్రపంచాన్ని నిర్మించడానికి అబ్బాయిలు తమ వంతు ప్రయత్నం చేస్తారు.10 రోజుల ఫైర్ ఫ్లైస్ ప్రోగ్రామ్ ని ముగించడానికి, ప్రశంసా కార్యక్రమం నిర్వహించ బడుతుంది. అక్కడ అబ్బాయిలు నేర్చుకున్న వాటిని ప్రదర్శిస్తారు, ధృవపత్రాలు అందుకుంటారు.

సూర్య

గురువారం 06 ఫిబ్రవరి, 2025

# అభాగ్యలకు అన్న వితరణ కార్యక్రమం

**రజిని ట్రస్టు & రక్త బంధం**

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పద్మని & రాఘవేంద్ర సహకారం తో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల





నిరాశ యాత్రీకులకు అన్న దానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్ మాట్లాడుతూ అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేశ్ పాల్గొనడ మైనది మన ఇంట్లో లో జరిగే ఫంక్షన్లకు కానీ .వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు అన్నదానము రక్తదానం చేయాలనుకున్న వాళ్లు 9391553146. 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కన్నా వెంకటేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేశు ఉదయ్ కుమారు. జయ ప్రకాష్ శంకర. తదితరులు పాల్గొని దాత ఎం.పద్మని, రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## స్త్రీ శక్తి భవన్లో బ్యాంకు వడ్డీ రుణాలుపై

# సమీక్ష సమావేశం



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న 958 స్వయం సహాయక సంఘాలు ఎస్ హెచ్ జి 1/4/2024 నుండి31/12025 సంఘాలకు చెల్లింపు బ్యాంకు రుణాలు వడ్డీలు ఇతర వివరాల సేకరణ నిమిత్తం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏపీఎం మల్లికార్జున మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాలు ఇతర సంబంధిత వ్యవహారాల లావాదేవీల పై ఎనిమిదో తేదీ షేరఫ్ ఆఫీసర్ కి నివేదిక అందజేయాలని వివోఏ లతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సిసి దామోదర్ వెంకటయ్య సుబ్బమ్మ హరి గోవిందమ్మ పాల్గొన్నారు స్త్రీ శక్తి భవన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉంది


**-బిజెపి నేత చిన్ని రెడ్డి గోవర్ధన్ రెడ్డి**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** బిజెపి రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఓబులవారిపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో కేంద్ర బడ్జెట్ కు మద్దతుగా థాంక్యూ మోడీజీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చిన్న రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారతీయ లక్ష్యంగా విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించడం కోసమే కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు అనంతరం విద్యార్థులతో కలిసి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్ట్ కార్డులు రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ అడ్డాగా రేషన్ మాఫియా



**గన్నవరం ఫిబ్రవరి 05సూర్య న్యూస్.** నియోజవర్గం పరిధిలోని బా బాపుల పాడు మండలం మల్లవల్లి ఇండస్ట్రియల్ అడ్డాగా రేషన్ మాఫియా రెండు లారీల్లో సుమారు 100 టన్నులు రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ప్రత్యేక విభాగం పోలీసులు అధికారులు ఆదేశాలు మేరకు వీరవల్లి పోలీసులకు అప్పగించారు. రేషన్ బియ్యం మాఫియా కు హనుమాన్ జంక్షన్ పోలీసులు పిడిఎఫ్ అధికారులు సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## భారీ రవాణా వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు

# భద్రతా నిబంధనలు పాటించాలి

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నారాయణ రాజు**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** భారీ సరుకు రవాణా వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని నిబంధనలు పాటించకుండా భారీ




వాహనాలను నడిపితే కఠిన చర్యలుతీసుకుంటామనిమోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ నారాయణరాజు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జగ్గయ్యపేట మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ నందు భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎం వి ఐ నారాయణరాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపరాదని, నిబంధనలకు మించి వాహనంలో అధిక బరువును వేయరాదని అన్నారు. డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడప రాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ నారాయణరాజు అల్ట్రాటెక్ యూనిట్ హెడ్ శివరాజ్ , గౌరవ్ గంగూలీ, లాజిస్టిక్ హెడ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ద్విచక్ర వాహనదారులు...

# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** విజయవాడ నగరములో ద్విచక్ర వాహన దారులు శిరస్త్రాణం ధరించకపోవటం పై ఆంధ్రప్రదేశ్ అత్యున్నత న్యాయస్థానం వారు గమనించుట మరియు రోడ్డు ప్రమాదములు పెరిగి మృతులు సంఖ్య పెరగటం పై ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు కొన్ని సూచనలు చేయుచూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనము నడుపునపుడు శిరస్త్రాణం పెట్టుకోవాలని, ఎవరైతే వాహనదారులు ఉల్లంఘనకు పాల్పడతారో అట్టి వాహన దారునికి అధికముగా జరిమానా విధించాలని , 90 రోజులు లోపల జరిమానా కట్టని వారి వాహనములు సీజ్ చేయాలని మరియు తరచూ మోటారు వాహన చట్టము ఉల్లంఘించిన వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేయుచూ రవాణా శాఖ వారికి ప్రతిపాదన పంపాలని ఆదేశించడమైనది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి శ్రీ ఎస్. వి. రాజ శేఖర్ బాబు, ఐ.పి.యస్, ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ వారి సూచన మేరకు నగర ట్రాఫిక్ విభాగము మరియు శాంతి భద్రత విభాగముల వారు నగరములో మరియు జిల్లాలో సదరు సూచనలపై అవగాహన కల్పిస్తూ ది 19-12-2024 నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించుట వలన వారి విలువైన ప్రాణములు కాపాడుకోవాలని విన్నవించుచూ, అవగాహన కల్పిస్తూ జరిమానాలు విధించు చున్నారు. చాలామంది ద్విచక్ర



వాహనదారులు గౌరవ హై కోర్టు సూచనలు గౌరవించి శిరస్త్రాణం ధరించి వాహనము నడుపుచున్నారు. కాని అత్యధిక వాహనదారులు పోలీసు వారు మోటారు వాహన చట్టం ఉల్లంఘనలపై విధించిన ఈ-చలానా జరిమానాలు కట్టకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుట మరియు కొంత అవగాహన లేకపోవడం వలన కూడా చాలా ఈ చలాన్లు పెండింగ్ వున్నాయి. పోలీసు కమీషనర్ ఆదేశాల ప్రకారం ది 03-02-2025 మరియు 04-02-2025 వతేదీలలో 90 రోజుల పైన జరిమానా కట్టకుండా వున్న వాహనములను తనిఖీ చేసి 141 వాహనములను సీజ్ చేయడమైనది. వారు వారి వాహనముపై ఉన్న జరిమానాలు కట్టిన పిదప వారి వాహనములను విడుదల చేయుచున్నారు. కావున యన్.టి.ఆర్ జిల్లా మరియు విజయవాడ నగరంలోని వాహనదారులు వారి వాహనములపై వున్న 90 రోజులు దాటి వున్న ఈ చలాన్ లను వెంటనే ఈ పరివాహన యాప్ ద్వారా గాని, మీ సేవలో గాని వెంటనే జరిమానా కట్టి పెండింగ్ లో లేకుండా చూసుకోవలసిందిగా కోరడమైనది. ది 01-03-2025 నుండి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నూతన మోటారు వాహన చట్ట నిభంధనల ప్రకారం మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై పెంచిన జరిమానాలు విధించబడును. ఉదా: ప్రస్తుతం హేల్మ్ టో ఉల్లంఘన పై రూ.135/-లు వున్నా జరిమానా రూ.1,000/-లు విధించబడును. అంతేకాక డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడిపినచో కొత్త చట్ట ప్రకారం రూ 10,000/- విధించబడును . ఇతర ఉల్లంఘనలు కూడా కొత్త మోటారు వాహన చట్టములో జరిమానాలు పెంచబడినవి అని తెలియచేయుచూ , ఈ విషయము వాహన దారులు గమనించి నిబంధనలు పాటించవలసినదిగా తెలియచేయు చున్నాము. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు అమలుపరుచుటలో ది 1-03-2025 నుండి పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటారని తెలియ చేయడమైనది.

## పోలకల్ గ్రామంలో టీడీపీ కార్యకర్త

# గుండెపోటుతో మృతి

**సి.బెళగల్ జనవరి 05 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పోలకల్ గ్రామానికి చెందిన ఉలిగి సోమప్ప (42) గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం తనకున్న మూడు



ఎకరాల పొలంలో ఉల్లి పంటకు నీరు కడుతుండగా, అలసటగా ఉందని పొలం దగ్గర నుండి వచ్చి, ఇంట్లో పడుకొని ఉండగా . కొద్దిసేపటికి అకస్మాత్తుగా చాతిలో నొప్పి రావడంతో, ఆసుపత్రికి తరలించే లోపు మృతిచెందాడు. మృతుడు ఉలిగి సోమప్ప గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ఎనలేని కృషి చేశాడని,మృతుడు సోమప్పకు భార్య పార్వతమ్మ,ముగ్గురు పిల్లలు కలరు.మృతుడికి ఐదు లక్షల వరకు అప్పులు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడు కుటుంబాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడు తరపున బంధువులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత యద్దనపూడి రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**దుత్తలూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత యద్దనపూడి రమణయ్య ఈ మధ్య కాలంలో హటాత్తుగా మరణించిన విషయమును స్థానిక నాయకులు





తెలియపరచగా, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఎమ్మార్పీ ఎస్ నేతలు కూటమి ప్రభుత్వ గెలుపులో ఎంతో కృష్ణి చేశారని, ఎప్పుడు ఏ అవసరం వచ్చిన నేను అండగా ఉంటానని, రమణయ్య ఉధ్యమంలో మొదటితరం నాయకుడు అలాంటి నాయకున్ని కోల్పోవడం చాలా భాధాకరమని ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని, వారి పిల్లల భవిష్యత్ కొరకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెక్కల వెంకటరెడ్డి , లెక్కల మాలకొండారెడ్డి, చింతగుంపల కృష్ణచౌదరి, యద్దనపూడి నరసయ్య , సూరిపోగు మాధవ ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, బెజవాడ గురవయ్య మాదిగ, గొల్లపల్లి మోహన్ రావు మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, టీడీపీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి అంకి పెద్దయ్య, మల్లెల తిరుమలేష్ మాదిగ, బర్రె అర్జున్ మాదిగ, గంగపట్ల నాగరాజు మాదిగ, టీడీపీ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కూటమి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం

# వెంటనే ఉపసంహరించాలి

**సిఐటియు వత్సవాయి మండల కార్యదర్శి బి.రాము**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం లో బుధవారం వత్సవాయి మండల కేంద్రంలో నిరసన




తెలియజేస్తూ ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ స్వాతంత్ర్యం ముందు నుంచి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేసింది. కోవిడ్కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్లోను, బయట ఎటువంటి చర్చ జరగకుండా 2019లో వేతనాలకోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక ఎ భద్రత కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్లను ఆమోదించింది. రెండు రోజుల్లో రాష్ట్రపతి ఆమోదం పొందింది. రూల్సు ఆమోదించింది. మోడీ ప్రభుత్వంలో అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఏనాడైనా అమలు ఉత్తర్వులు ఇస్తామని ఇటీవల ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రీ బడ్జెట్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో ఎ ప్రకటించగా వారంతా తీవ్రంగా వ్యతిరేకించన గానీ ప్రభుత్వం మొండిగా ఉందని కార్మికవర్గానికి ప్రస్తుతం వున్న కొద్దిపాటి హక్కులను కుదించడమే లేబర్ కోడ్స్ ముఖ్య ఉద్దేశం. సరళీకరణ విధానాల అమలులో భాగంగా ప్రస్తుత కార్మిక చట్టాలు తమకు అడ్డంకిగా ఉన్నాయని వాదిస్తున్నారు. కార్మిక హక్కులు కాలరాసి పెట్టుబడిదారులకు పెద్దపీట వేయడానికి లేబర్ కోడ్స్ వచ్చాయి. లేబర్ కోడ్లు ఇంకా అమలులోకి రాకుండానే పరోక్షంగా అమలు చేస్తున్నది. లేబర్ కోడ్స్ అమలులోకి తెచ్చి కార్మికవర్గాన్ని కట్టుబానిసలుగా పనిచేయించి దోపిడీని మరింత తీవ్రతరం చేయబోతున్నది. అందుకే యావత్తు కార్మికవర్గాన్ని లేబర్కోడ్ల ప్రమాదాన్ని . అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధం అవుతుందని పోరాటం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జానీ ,ప్రసాద్,లుర్దు, వెంకటరమణ, కాజా, నాజ్ ,శ్రీనివాస్ రావు, కాసిం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల చేష్టలకు నిలువునా

# కాలిపోయిన మామిడి తోట

**హిందూపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** హిందూపురం రూరల్ మండలం కోటిపి గ్రామ పొలాల్లో ఆకతాయిలు ఎండు గడ్డి కి నిప్పు పెట్టడంలో తిప్పన్న అనే రైతుకు చెందిన మామిడి



తోట కాలి బూడిదైంది. మామిడి తోటల చుట్టూ గడ్డి ఎండిపోవడంతో అటుగా వెళ్లే ఆకుతాయిలు నిప్పు పెట్టారు. మంటలు చెలరేగి తోటకు ఆనుకుని ఉన్న కంచికి అంటుకొని పెరిగిన మామిడి చెట్లు కాలిపోయాయి. వేసవికాలంలో ఆకతాయిలు చేసే చిల్లర చేష్టలకు మామిడి తోట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిప్పన్నకు చెందిన మామిడి చెట్లతో పాటు డ్రిప్ పరికరాలు కాలిపోవడంతో సుమారు మూడు లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటినట్లు తిప్పన్న తెలిపారు.

# మా పాఠశాల మాకే కావాలి కలెక్టర్ గారు...!

**ప్యాపిలి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** ప్యాపిలి మండల పరిధిలోని వెంగళం పల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను అదే గ్రామంలో మెయిన్ పాఠశాలలో విలీనం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న సమాచారం ఎస్సీ కాలనీవాసుల దృష్టికి రావడంతో బుధవారం ఎస్సీ కాలనీవాసులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేసి తమ పాఠశాల తమకే కావాలి కలెక్టర్ గారు అని నినాదాలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షుకుర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ సుమారు 28 సంవత్సరాల నుండి కేఈకే నగర్ ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఉన్నదని, ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడానికి పునాదులు వేసిన కాలనీలోని పాఠశాలను ఏవేవో





సాకులు చెప్పి మెయిన్ పాఠశాలలో విలినం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని పాఠశాల విలీనం తో వర్గాలు గా ఏర్పడే అవకాశం ఇవ్వద్దని , ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే తమ కాలనీ లోని పాఠశాల కోసం ఎస్సీ కాలనీ వాసులంతా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు . ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాల విలీన ప్రక్రియ ఆలోచనను విరమించుకోవాలని వేడు కుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో నాగమద్దులు , శీలమ్మ ,రాజమ్మ , రమాదేవి, దస్తగిరమ్మ, మల్లేశ్వరి, రాజేష్ ,ఓబులమ్మ , బాల మద్దిలేటి ,తిరుపాలు, గోవిందు, మధు కృష్ణ, నాగమద్దయ్య ,దస్తగిరి , తల్లి దండ్రులు ఎస్సీ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### చేనేత సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన

# కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి


**హిందూపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బీసీ సంక్షేమ శాఖ మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ



బుధవారం హిందూపురం పర్యటనలో భాగంగా చేనేత ఆఫీసుకు విచ్చేయడం జరిగి నది, ఈ సందర్భంగా నూతన ఎన్డీఏ కూటమి చైర్మన్ డి. ఈ. రమేష్ తోటి కౌన్సిలర్లతో కలిసి బిజెపి పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి కలవడం జరిగినది ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరఫున మంత్రివర్యులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసి స్థానికంగా చేనేత సమస్యల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు,వినయ్, మల్లికార్జున్,శివప్ప,కార్తీక్, రవి,భూషణ్,కీర్తి మరియు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా నంది ఉత్సవం

**హొళగుంద ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో వెలసిన సిద్దేశ్వర స్వామి జాతరను పురస్కరించుకుని బుధవారం రాత్రి నందిఉత్సవం కార్యక్రమం భక్తుల



కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఉచ్ఛాయంలో ప్రతి ష్టించిన నంది విగ్రహానికి పూజారులు మహా మంగళహారతి, తదితర ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం భక్తులు స్థానిక తేరు బజారులో ఉచ్ఛా యాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగి అక్కడి నుండి యధా స్థానానికి చేర్చారు. జాతరలో భాగంగా రథోత్సవానికి ముందు ఈ విధంగా రెండు రోజులు నంది ఉచ్ఛాయం అనగా "చెడు",గజ ఉచ్ఛాయం అనగా "మంచి" పేరిట ఉచ్ఛాయాలు లాగడం అనాదిగా ఆనవాయితీగా వస్తోందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. నేడు అనగా గురువారం గజ ఉత్సవం అనంతరం శుక్రవారం 7వతేదీన సిద్ధేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త రాజపంపన్న గౌడ్ తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు శివశంకర్ గౌడ్, సిద్దార్థ గౌడ్,హరీష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాల ఏర్పాట్ల కోసం ఇప్పటికే పంచాయతీ సర్పంచ్ చలువాది రంగమ్మ, ఆమె తనయుడు చలువాది పంపాపతి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, ఏర్పాట్లను దగ్గరుండి మరి చేయిస్తున్నారు. అలాగే ఎస్సై బాల నరసింహులు , పోలీసులు సైతం భద్రత ఏర్పాట్లను చేపడుతున్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# కిషోరి వికాసం

**రావులపాలెం ఫిబ్రవరి 05సూర్య న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట సిడిపిఓ ఎ గజలక్ష్మి



ఆదేశాలు మేరకు ఐసిడిఎస్ సూపర్ వైజర్ హిమశ్రీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన కిషోరీ వికాశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సూ పర్ వైజర్ మాట్లాడుతూ బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, సంరక్ష ణకు క్రృషి చేయాలని పలు సూచనలు సూచించారు. 11 నుంచి 18 ఏళ్ళ లోపు బాల బాలికలకు, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నైపుణ్య ఉపాది, ఆత్మరక్షణ, లింగ వివక్షత, వ్యక్తిగత ఋతు శ్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, బాల్య వివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ లు డి గంగావతి,ఎంఎస్ కె ఆర్ సత్యవతి,అంగన్వాడీ కార్యకర్తలు వై రాణి తదితరులు పాల్గొన్నారు.

## రేషం సబ్సిడీ పునరుద్ధరించాలని మంత్రికి వినతి



**హిందూపురం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** హిందూపురం లో అభివృద్ధి పనుల్లో భాగంగా మంత్రి సవితమ్మ హిందూపురం బుధవారం విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా చేనేత కార్మికులు మంత్రి సవితమ్మ తో కలిసి రేషం సబ్సిడీని పునరుద్ధరించాలని వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందజేయాలని ఆమెకు మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు దేవరాజు బాబు సాబ్ చలపతి అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న డాన్స్ ఈవెంట్

**రెండవ రోజుకు చేరుకున్న శ్రీ అచ్చం పేరంటాలమ్మ తల్లి మహోత్సవాలు**

**దెందులూరు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** మండలం గాలాయగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి.



భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించు కున్నారు. తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆంధ్రప్రదేశ్ లో ప్రఖ్యాతిగాంచిన కళాకారులచే ప్రదర్శింపబడిన డాన్స్ ఈవెంట్ ప్రోగ్రాం సందర్శికులను ఆకట్టుకుంది. ఈ కళాకారులను ఆలయ తిరునాళ్ల ఉత్సవ కమిటీ అభినందిం చారు. ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భక్తులను ఆకర్షించేందుకు వివిధ రకాల వేషధారణలు, చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు వివిధ రకాల వినియాసాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు అభినందించడం విశేషం.

# స్థానిక సత్రాలవారితో సమావేశం నిర్వహించిన ఈఓఎం. శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి డి. నాగజ్యోతితో కలిసి బుధవారం స్థానిక సత్రాలవారితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎస్.ఆర్.బి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంభూపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ముందుగా కార్య నిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్రాల నిర్వాహకులు అందరు కూడా భక్తులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. బ్రహ్మోత్సవాలలో క్షేత్రాన్ని సందర్శించే భక్తుల ప్రతీరోజు పెరుగుతోందని చెబుతూ ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం కంటే భక్తులు అధిక సంఖ్యలో దర్శించే అవకాశం ఉందన్నారు. అన్ని ఏర్పాట్లను కూడా దేవస్థానం 20 శాతం నుంచి 30 శాతం దాకా పెంపుదల చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నిసత్రాల వారు కూడా గత సంవత్సరం కంటే కూడా అదనంగా ఏర్పాట్లు చేసుకోవాల న్నారు. అన్ని సత్రాల వారు కూడా సేవాదృక్పథంతో భక్తులకు సేవలు అందించాలన్నారు. దేవస్థానం కూడా సత్రాల వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తుల సంఖ్య అత్యధికంగా ఉంటుందని, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుకే అన్ని సత్రాల వారు కూడా వారికి కావలసిన సరుకులు, ఇతర సామాగ్రి మొదలైనవాటిని బ్రహ్మోత్సవాల ప్రారంభంకంటే ముందుగానే కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ప్రతీ సత్రం వారు కూడా శు చీశుభ్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సత్ర ప్రాంగణాన్ని





పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.బ్రహ్మోత్సవాలలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని సత్రాల వారు కూడా తగినంత మేరకు చెత్తకుండీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెత్తాచెదారాలను చెత్తకుండీలలో మాత్రమే వేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త చెదారాలను తొలగించే ఏర్పాట్లు వుండాలన్నారు.భద్రతా చర్యలలో భాగంగా అన్ని సత్రాల వారు కూడా తగినంత స్థాయిలో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని సి.సి. కెమెరాలు కూడా సజావుగా పనిచేసే విధంగా తగు ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు.అదేవిధంగా సత్రాలు అన్నదానం కోసం ఆయా వంటకాలు వండేటప్పుడు, అన్నదానం చేసేటప్పుడు కూడా శు చీశుభ్రతలు ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. తాజా కూరగాయలనే వాడాలన్నారు.బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అన్ని సత్రాల వారు కూడా ముందస్తుగానే నీటిట్యాంకులలో నీటినిల్వ చేసుకోవాలన్నారు. దేవస్థానం నిరంతరంగా నీటిసరఫరా చేస్తుందని తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైలక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత క్షేత్రంగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలుకు సత్రాల వారు కూడా సహకరించా లన్నారు. ఈ విషయమై సత్రాలలో వసతి పొందే భక్తులకు సత్రయాజమాన్యాలు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి నాగజ్యోతి మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కల్పనకు అన్ని సత్రాల వారు కూడా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ విషయమై సత్ర యాజమాన్యాల వారు ఆయా సత్రాలలో విధులు నిర్వహిస్తున్న కౌంటరు సిబ్బందికి, అన్నదానం సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. భక్తులకు తాగునీటి సమస్య లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ప్రజాసంబంధాల అధికారి, వసతి విభాగం అధికారులు పాల్గొన్నారు.అలాగే స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, స్థానిక మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఎప్పుడూ అండగా ఉంటా

**టిడిపి ఫైర్ బ్రాండ్ సుధారెడ్డి**

**ప్రముఖ జర్నలిస్టు పాటూరి హరి కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** తన తండ్రి పాటూరి వెంకటస్వామిని కోల్పోయిన ప్రముఖ జర్నలిస్టు పాటూరి హరి కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే





పులివర్తి నాని సతీమణి టిడిపి ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధా రెడ్డి అన్నారు. జనవరి 22వ తేదీన చనిపోయిన వెంకటస్వామి కర్మ క్రియలు ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం జర్నలిస్ట్ హరి స్వగృహమైన శాంతినగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మృతుడు వెంకటస్వామికి పలువురు ప్రముఖులు పార్టీలకు అతీతంగా వచ్చి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు పాటూరి హరి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం అహర్నిషలుగా కృషి చేసిన విషయాన్ని ప్రస్తావించారు.జర్నలిజం తో క్షేత్రస్థాయి నుంచి పటిష్టమైన క్యాడర్ తో పాటూరి హరి చేసిన సేవలను తాను ఎప్పటికీ మరిచిపోనని అన్నారు.మీకు ఏ కష్టం వచ్చినా మిమ్మల్ని ఆదుకోవడానికి పులివర్తి కుటుంబం ముందుంటుందని పాటూరి హరికి భరోసా ఇచ్చారు. మృతుడు వెంకటస్వామికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం జర్నలిస్టు హరి పులివర్తి సుధా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.మీ తోడ్పాటు మరువలేనిది – జర్నలిస్టు పాటూరి హరి తన తండ్రి వెంకటస్వామి మృతి మా కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని, అలాంటి సమయంలో మా కుటుంబన్ని ఓదార్చిన ప్రతి ఆత్మీయ మిత్రులకు, సహచరులకు ప్రజా ప్రతినిధులకు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి,మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్, చిత్తూరు పార్లమెంట్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి లాయర్ ముత్యాలు కు ఆయన ప్రత్యేకంగా తన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిన్నప్పరెడ్డి అశోక్ రెడ్డి,సుధాకర్ సహదేవయ్య, రమణ, నాయకులు మునస్వామి నాయుడు జెడి బాలాజీ, సర్పంచ్ భూపాల్, గురు శంకర్ ప్రసాద్, పరందామయ్య రాంబాబు మార్కండేయులు, చెంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మికులు నిరసన

**సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ**

**హాలహర్వి ఫిబ్రవరి05 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కొడుకు వ్యతిరేకించాలని సిఐటియ మండలం అధ్యక్షుడు కృష్ణ అన్నారు.బుదవారం హాలహర్వి లో




సిఐటియ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు రోడ్డుపై నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పిలుపుమేరకు కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుండి తీసుకొస్తుందిని కార్మికులకు ప్రమాదకరమైన ఈ కోడ్లను వ్యతిరేకించాలన్నారు.పెట్టుబడిదారులు అనుకూలమైన చట్టాలు తెచ్చి కార్మికులకు వ్యతిరేకమైనటువంటి పనులు చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దరప్ప,ఈరన్న , బసవరాజు,లెంకిప్ప,బసవరాజు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# దళితుడి పై పంచాయతీరాజ్ సిబ్బంది దాస్టికం

**వైఎస్ఆర్సిపి సానుభూతిపరుడు బండి రాజు ఇంటికి తాగునీటి సరఫరా నిలిపివేత**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గండ్రాయి గ్రామం దళిత పేద కుటుంబానికి చెందిన బండి రాజు ఇంటి దగ్గర డ్రైనేజీ పనులు నిమిత్తం త్రాగునీరు



సరఫరా నిలిపివేసిన పంచాయితీ శాఖ అధికారులు, కక్షపూరితంగానే తాగునీటి నిలిపారని చుట్టూ ఉన్న ప్రజలు వాపోయారు. ప్రత్యామ్నా యంగా తాగునీటి నీ అందించే ఏర్పాటు చేయని వైనం విషయం గ్రామ నాయకులు ద్వారా తెలుసు కున్న నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు బుధవారం గ్రామానికి వెళ్లి గ్రామ నాయకులతో కలిసి బండి రాజు ఇంటి వద్ద సమస్యను పరిశీలించి, తాగునీటిని అందించకపోవడంపై ఖండించారు. వెంటనే గ్రామ సెక్రెటరీ సంధ్యా తో చరవాణితో మాట్లాడి సమస్యను వివరించారు.సెక్రటరీ స్పందించి రెండు మూడు రోజుల్లో తాగునీటిని సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు

# కల్పించాలని మంత్రి కి వినతి

**హిందూపురం ఫిబ్రవరి05సూర్య న్యూస్** హిందూపురం లో అభిరుద్ధి కార్యక్రమం లో భాగంగా బుధవారం బి సి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ విచేశారు ఈ సందర్భంగా ఏం ఎస్ ఫ్



విద్యార్ధి సంఘం జిల్లా అద్యేక్షులు రవికుమార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో చాల వసతి గృహాలకు ప్రహరీ గోడలు లేక విద్యార్థులకు రక్షణ కరువవుతుంది అనిఅదేవిదంగా మరుగుదొడ్ల సమస్యలు,నీరు పై అదేవిదంగా నిత్యం విద్యార్థులకు బాగోగులు చూసే హాస్టల్స్ వార్డెన్లు విద్యార్థులకుఅందుబాటులోలేకపోవటం ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని తెలియజేడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత సమైక్య జిల్లా అద్య క్షులు నారాయణ,జై భీమ్ పార్టీనాయకులు నాగరాజు,శివ,రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో

# వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** ధర్మవరం మంత్రి కార్యాలయం ప్రకటన అమరావతి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల విషయంలో రోగులు సంతృప్తి చెందడమే ప్రాతిపదికగా డాక్టర్లు పనిచేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లో(జిజిహెచ్‌లు) సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాల్ని సాధించగలుగుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లతో ఐవిఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ పై బుధవారం వెలగపూడి ఏపి సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా, పరిశుభ్రత, మందుల సరఫరా, సిబ్బంది ప్రవర్తన, అవినీతి తదితర అంశాలపై ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో సవరించుకుని సేవల్ని మెరుగుపర్చుకోవాలని మంత్రి సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 30 పాయింట్ల కార్యాచరణ ప్రణాళిక అమలు విషయంలో కొంతమేర ప్రగతి కనిపించినప్పటికీ మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన



అవసరముందన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో స్ట్రెచర్లు, వీల్ చెయిర్లు లేక గర్భిణిలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి చిన్న చిన్న సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు. ఉదయం రోగుల్ని ఏ డాక్టరైతే చూస్తారో టెస్ట్ ల రిపోర్టులొచ్చాక సాయంత్రం అదే డాక్టర్ చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐవిఆర్ ఎస్ సర్వేలో వచ్చిన ఫిర్యాదు లాధారంగా సేవల్ని మెరుగుపర్చేందుకు సూపరింటెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవలకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నా రని, పేద రోగులు సంతృప్తి చెందేలా సేవలం దించే విషయంలో ఏ మాత్రం తాత్సారం ఉండకూడదని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఐవిఆర్ ఎస్ సర్వే ఆధారంగా సేవల్ని ఎంతమేరకు మెరుగుపర్చగలమనేది దృష్టిలో ఉంచుకుని పనిచేయాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవల విషయంలో సూపరింటెండెంట్లే పూర్తి బాధ్యత వహిం చాలన్నారు. ఇ-హెల్త్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతని వ్వాలన్నారు. రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఇహెచ్ ఆర్) అందుబాటులో కొస్తే సేవలు మరింత సులభతరమ వుతాయన్నారు. వైద్య విద్యా సంచాలకులు ( డిఎంఇ) డాక్టర్ నరసింహం వర్చువల్ గా పాల్గొన్నారు.

# గుండెకు భరోసా టేనెక్టిప్లెస్ ఇంజక్షన్

**కావలి ఏరియా ఆస్పత్రిలో ఉచితంగా లభ్యం**

**కూటమి ప్రభుత్వ సేవలు హర్షణీయం**

**హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. పద్మావతి**



**కావలి ఫిబ్రవరి0 5 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రణాళికలను అమలు చేస్తుందని కావలి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారికి మొదటి గంటలోనే గుండెకు భరోసాగా ఉచితంగా 45 వేల రూపాయలు విలువచేసే టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ ను అందించి ప్రాణాలు కాపాడుకునేలా అన్ని ప్రభుత్వాస్పత్రులలో ఏర్పాటు చేశారన్నారు. కావలి ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోనూ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా కూటమి ప్రభుత్వం అన్ని ప్రభుత్వాస్పత్రులలో ఖరీదైన అత్యవసర మందులు అందుబాటులో తీసుకురావడం హర్షణీయమన్నారు. గుండెపోటు వచ్చిన వారి ప్రాణాలను కాపాడుకునేందుకు కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ అందుబాటులో ఉందని కావలి పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేరుకోవాలని కోరారు. ముఖ్యంగా గుండెపోటు లక్షణాలను వివరిస్తూ ఛాతీ నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటు ఉన్నట్లు గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు ఉన్న మొదటి గంటలోనే 108కి ఫోన్ చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం కానీ, ఏరియా ఆసుపత్రి, లదా జిల్లా అసుపత్రికి తీసుకొని వెళ్తారన్నారు.ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, మొదటి గంటలోనే రూ 45 వేల రూపాయల విలువైన టెనెక్టిప్లెస్ ఇంజక్షన్ ను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడుతారన్నారు. అన్ని సర్వజన ఆసుపత్రుల్లో, ఎన్.టి.ఆర్ వైద్య సేవతో గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు.మొదటి గంట అత్యంత కీలకమన్నారు. వెంటనే చర్య తీసుకుని, ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.

### రబి సీజన్లో వేసిన పంటలను రైతులు

# ఈకేవైసి చేసుకోవాలి

**మండలం వ్యవసాయ అధికారి శివ శంకర్**

**హలహర్వి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** రబి సీజన్లో వేసినపంటలను ఈకేవైసి చేసుకోవాలని ఏఓ శివ శంకర అన్నారు.గురువారం హలహర్వి మండలం






మేదేహల్,కామినవాల్ గ్రామంలో పోలం పిలిపిస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలను సందర్శించి రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు చేశారు.ఆఖరి దుక్కిలోనే లో కాంప్లెక్స్ రోలు వేసుకోవడంతో పాటుగా పొటాష్,యూరియా మాత్రమే వేసుకోవాలని రైతులుకు సూచించారు.ఖరీఫ్ సీజన్లో వేసిన కంది పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ మరియు నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది మద్దతు ధర 7550/-క్వింటాకు కంది పంట వేసిన రైతులందరూ ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సూరన్న, ఎఈఓ శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

### ర్యాలీ కేశవ గోపాలస్వామి ఆలయంలో

# ఘనంగా లక్ష తులసి పూజ

**ఆత్రేయపురం ఫిబ్రవరి 05సూర్య న్యూస్ :** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి గోపాలస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రం





ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో స్వయంభుగా వెల సిన శ్రీ జగన్మోహిని కేశవ గోపా లస్వామి ఆలయంలో బుధవా రం అర్చక స్వాములు లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా తులసి మాలలతో ఎంతో సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు కనుల నిండుగా దర్శనం చేసుకునేలా విశ్వక్షేన పూజ, పుణ్యః వాచకం, మండపారాధన, కలశ పూజ, శ్రీ స్వామి వారికి విశేష అభిషేకం, అనంతరం బాలభోగం, తులసి పూజ, శాంతి హెూమం, అనంతరం శాంతి కళ్యాణోత్సవం కార్యక్రమాలు వైభవంగా జరిపించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతల వెంకటరమణమూర్తి, అసిస్టెంట్ శ్రీను, వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.


### పుప్పాల వెంగన్న పల్లె లో

# గ్రామసభ నిర్వహించినయాడికి సీఐ

**యాడికి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరియు తాడిపత్రి ఏ ఎస్ పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు యాడికి సీఐ ఎం. ఈరన్న



బుధవారం ఫ్యాక్షన్ గ్రామమైన పి. వెంగన్న పల్లె గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, పోలీస్ పికెట్ ను చెక్ చేసి సిబ్బందికి పై అధికారుల ఉత్తర్వులను



తెలియ చేసి, గ్రామంలోని అందర్నీ పిలిపించి గ్రామసభ నిర్వహించడం అయినది. గ్రామంలో ఎటువంటి గొడవలు చేసుకోకూడదని, సమస్యలు ఏమైనా ఉంటే పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని, లేనియెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గుండె నొప్పికి ఖరీదైన టెనెక్ట ప్లస్ మందు చిన్న గొట్టిగల్

**ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు ఉచితంగా డాక్టర్ సిహెచ్ వైద్య అధికారి శ్రీధర్**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** గుండె నొప్పికి ఖరీదైన,టెనెక్ట్ ప్లస్ 'మందు చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు ఉచితంగా లభిస్తుందని చిన్న గొట్టి గల్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డాక్టర్ సిహెచ్ వైద్య అధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుండె నొప్పికి సంబంధించిన వ్యాధుగ్రస్తులకు మరియు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఒకప్పుడు ఆందోళనకు గురవుతున్నారు, అంతేకాకుండా వయసు పైబడిన వారిలో ఈ సమస్య తల తేది జీవన ఆహారపు అలవాట్లు కారణంగా వయసు సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది అంతేకాకుండా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంటలు ఖరీదైన అత్యవసర టెనెక్ట్ ప్లస్ ఇంజక్షన్ అత్యవసరంగా వినియోగించుకోవాలని లేని సమయంలో ప్రమాదం చెంది అవసరం ఎంతైనా ఉందన్నారు దీని విలువ సుమారు 45000 రూపాయలు కొనుగోలు చేస్తున్న ప్రజలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజలకు రోగి ప్రాణాలు కాపాడే అవకాశం కల్పించారన్నారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందక అధిక సంఖ్యతో గుండెపోటుతో మరణించే వారి సంఖ్య అధికంగా ఉంటుందని గ్రహించిన కూటమి ప్రభుత్వం అధిక గుండుపోటుతో నొప్పి రోగులకు ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు



అంతేకాకుండా హబ్ అండ్ స్పోక్ విధానం మురుగైన సేవలు అందజేస్తామని డాక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. అంతేకాకుండా ఈ సదవకాశాన్ని ఇప్పుడు చిన్నగొట్టుగల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటుకు గురైన వారికి , టెనెక్ట్ ప్లస్ , ఇంజక్షన్ అందుబాటులోకి ఉచితంగా సరఫరా చేస్తారని వైద్య అధికారి డాక్టర్లు శ్రీధర్ తెలిపారు అంతేకాకుండా మండలంలోని గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంతాలు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారిడాక్టర్ శ్రీధర్ తెలిపారు.

### వసంతరావు పై విచారణ అధికారుల తీరుపై

# ఫిర్యాదు దారుడు అసంతృప్తి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 05 సూర్య న్యూస్ :** పోస్ట్ మ్యాన్ ఉద్యోగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ ప్రభుత్వంలో పైరవీలు చేసిన పోస్ట్



మెన్ పి.వి.వసంతరావుపై పోస్టల్ శాఖ అధికారులు జగ్గయ్యపేటలో విచారణ చేపట్టారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించినట్లు ఫిర్యాదు పై సస్పెండ్ చేసిన ప్పటికీ వారిలో ఎలాంటి మార్పు రాకుండా యధావిధిగా ఎన్నికల ప్రచారాన్ని బహిరంగంగానే నిర్వహిం చడం జరిగింది. పోస్టల్ శాఖ ఉద్యోగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసంతరావు పై శాఖా పరంగా ఉద్యోగం నుండి తొలగించాలని జగ్గయ్యపేటకు చెందిన జావీద్ అహ్మద్ పోస్టల్ శాఖకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషన్ నిబంధనలను ప్రతిక్రమించటమే కాకుండా పోస్టల్ శాఖ అధికారుల ఉత్తర్వులను భేఖాతర్ చేసి ఇష్టానుసారంగా ప్రవర్తించడం జరిగిందని. ఇలాంటి వారిని కొనసాగిస్తే పోస్టల్ శాఖ ద్వారా ప్రజలు పంపించే విలువైన సమాచారం. ఆస్తులు దుర్వినియోగమైతాయని కనుక వారిని వెంటనే పోస్టల్ శాఖ నుండి తొలగించాలని జావిద్ అహ్మద్ కోరగా దీనిపై పోస్టుల శాఖ వారు ప్రత్యేక విచారణ కోసం అధికారులను నియమించడం జరిగింది. బుధవారం నాడు జగ్గయ్యపేట పోస్ట్ బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన విచారణలో విచారణ అధికారులు చేపట్టిన విచారణ తీరు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై ఫిర్యాదుదారుడు జావీద్ అహ్మదు అసంతృప్తిని వ్యక్తం చేసి, ప్రత్యేక అధికారుల త్రీ మాన్ కమిటీ చే విచారణ జరిపించాలని కోరారు.

### సైబర్ నేరగాళ్ల పట్ల...

# అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ అసోసియేషన్ కార్యాలయంలో 50 మంది సభ్యులకు**

**సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తం అవగాహన**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ సభ్యులకు జాంపేట నందుగల రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ ఆఫీసు నందు సుమారు 50 మంది సభ్యులకు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తక్కువ ధరకే వస్తువులు అంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని, అత్యాశతో వెనుకాముందు ఆలోచించకుండా లింక్ క్లిక్ చెయ్యవద్దని, తక్కువ ధరకు వస్తువులు అంటే.. అది ఖచ్చితంగా మోసమే అని గ్రహించాలని సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన తూర్పుగోదావరి జిల్లా సైబర్ కమాండో టీం త్వరగా అవగాహన సదస్సు కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆదికవి నన్నయలో ఘనంగా..

# జాతీయ గిరిజన మహెూత్సవాలు

**ఆకట్టుకున్న గిరిజన నృత్య ప్రదర్శనలు**

**తెలుగుజాతి సంస్కృతికి ముద్దుబిడ్డలు ఆదివాసీలు**

**రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 05 సూర్య న్యూస్** తెలుగు జాతి సంస్కృతీ వైభవాన్ని కాపాడుతున్న ముద్దుబిడ్డలు ఆదివాసి బిడ్డలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం నన్నయ విశ్వవిద్యాలయ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) జాతీయ కమీటీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆదివాసీల సాంస్కృతిక మహెూత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ విశ్వవిద్యాలయ అధికారులు, ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సంస్కృతిక మహెూత్సవాలను ప్రారంభిం చారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముందు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన గిరిజన ఆదివాసీల కళాకారులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో విశ్వవిద్యాలయ చాళుక్య ద్వారం నుండి ఆడిటోరియం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ








ఎన్టీఆర్ గిరిజనులకు అందించిన సేవలను గుర్తుచేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నాయని అన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలే లక్ష్యంగా శిక్షణ పొందాలన్నారు. కళలను, సాంస్కృతిని గిరిజనులు పరిరక్షిస్తున్నారని స్పష్టంచేశారు. గిరిజన ప్రాంతాల నుండి నూతన జాతీయ రహదారులు వేస్తున్నారని చెప్పారు. తెలుగు భాషా, సంస్కృతి, సాహిత్యాన్ని పరిరక్షించడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. చక్కని కార్యక్రమం నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గిరిజన ప్రాంత్రాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఆవిర్భవించిందని అన్నారు. మహనీయులు ఆలోచనలను, ఆశయాలను సాకారం చేసే విధంగా గిరిజనులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చెప్పారు. ఈ విశ్వవిద్యాలయం చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ వారిని అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో ఎంతో అద్భుతమైన ప్రాచీన గిరిజన నృత్య ప్రదర్శనలు నిర్వహించామని అన్నారు.

### సీతానగరం,కోరుకొండ సరిహద్దులను

# ఖచ్చితంగా గుర్తించాలి

**నిర్దుష్ట సమయంలో రీ సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్ పి.ప్రశాంతి**

**తూర్పు గోదావరి ఫిబ్రవరి 05 సూర్య న్యూస్:** బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా సర్వే అధికారి బి. లక్ష్మి నారాయణ తో కలిసి సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో గ్రౌండ్ ట్రూథింగ్ పనులను పరిశీలించి రైతులతో సంభాషించడం జరిగింది. అనంతరం కోరుకొండ మండలం కోటి గ్రామంలో రీసర్వే పురోగతిని సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గ్రౌండ్ ట్రూటింగ్ సర్వే ఖచ్చితత్వాన్ని ధృవీకరించడానికి క్షేత్ర స్థాయి భూమిపై డేటాను సేకరించే ప్రక్రియ అన్నారు. ఇది రిమోట్ సెన్సింగ్, కార్టోగ్రఫీ మరియు వాతావరణ శాస్త్రంతో సహా అనేక రంగాలలో ఉపయోగించబడుతుందని తెలిపారు . క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే సర్వే బృందం జవాబుదారీతనం కలిగి ఉండాలని ఆదేశించారు. జియోలొకేషన్ రికార్డ్ , ఇమేజ్ ఫీచర్లను ధృవీకరించడానికి భూమిపై వాస్తవికత ఆధారంగా గ్రౌండ్ ట్రూటింగ్ సహాయపడుతుందన్నారు. గ్రౌండ్ ట్రూటింగ్





ద్వారా భూముల సరిహద్దులను గుర్తించడం సులభతరం చేస్తుందని, ఎటువంటి వివాదాలు తావులేకుండా పారదర్శకంగా ఉండేలా తోడ్పాటు పడతుందని తెలిపారు. రైతు వారీగా సరిహద్దులు తప్పనిసరిగా గుర్తించి, మార్కింగ్ ఇవ్వలన్నారు. ఇప్పటికే రీ సర్వే నిమిత్తం కార్యాచరణ సమయపాలన పై మార్గదర్శకాలు జారీ చేశామని, ఆమేరకు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. కోరుకొండ మండలం కోటి గ్రామంలో రీ సర్వే పనులను పురోగతి పై , రికార్డుల నిర్వహణ పై సమీక్షించారు. రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను , మార్గదర్శకాలు మేరకు సమయపాలన పాటించాలని ఆదేశించారు. రీ సర్వే లో అభ్యంతరాలు ఉంటే వాటిని అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని , ఆమేరకు పరిష్కారం చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఈరోజుకి ఆరోజు క్షేత్ర స్థాయి లో సర్వే వివరాలు, సర్వే రికార్డులను అనుసరించి బేరీజు వేసుకోవాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సీతానగరం, కోరుకొండ మండలం క్షేత్ర స్థాయి సర్వే సిబ్బంది, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.